నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
మంగళవారం 11 నవంబర్ 2025
పేజీలు 13



## పీజీఆర్ఎస్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** పజా సమస్య పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన పిజిఆర్‌యస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన 301 అర్జీలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ వారితో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డి ఆర్ ఓ కె. మోహన్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మీ, కుసుమ కుమారి, చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితులో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించినప్పుడే అధికారులపై విశ్వాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు పాల్గొన్నారు.

# స్పాట్ అడ్మిషన్లు... గోవిందా..

- ఏపీపీజీసెట్ ద్వారా కేవలం 45శాతం సీట్లు మాత్రమే భర్తీ
- ఎస్వీయూలో సుమారు 51విభాగంలోని పీజీ కోర్సులలో 2వేల సీట్లు
- ఇప్పటి వరకు 759 సీట్లు మాత్రమే భర్తీ
- పద్మావతి మహిళా వర్సిటీలో 50శాతం సీట్లు భర్తీ కాలేదు
- అయోమయంలో ఆయా యూనివర్సిటీలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

జిల్లాలోని వర్సిటీలల్లో పీజీ స్పాట్ అడ్మిషన్లపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఇప్పటి వరకు ఏపీపీజీసెట్ -2025 ద్వారా కేవలం 45శాతం సీట్లు మాత్రమే భర్తీ కావడంతో అటు వర్సిటీ అధికారులు ఇటు ఉద్యోగులు వర్సిటీల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా ఎస్వీయూలో సుమారు 51 విభాగంలోని పీజీ కోర్సులలో సుమారు 2 వేల సీట్లకు పైగా ఉండగా ఇప్పటి వరకు 759 సీట్లు మాత్రమే భర్తీ అవడం గమనార్హం. అలాగే పద్మావతి మహిళా వర్సిటీలోనూ ఇప్పటి వరకు కనీసం 50శాతం సీట్లు భర్తీకి నోచుకోలేదు. ఇది ఇలా ఉండగా ఉన్నత విద్యామండలి అకడమిక్ ఇయర్ ప్రారంభమై సుమారు ఆరు నెలలు గడుస్తున్నా అడ్మిషన్ల ప్రక్రియలో జాప్యం చేయడం ఇందుకు ప్రధాన కారణమని అధ్యాపకులు, వర్సిటీ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ప్రభుత్వం తీరుతో వర్సిటీల భవితవ్యం ఆగమ్య గోచరం...

ఏపీపీజీసెట్ కన్వీనర్ కోటా నియామకాలు పూర్తయి రెండు నెలలు గడుస్తున్నా వర్సిటీలల్లో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియను ఉన్నత విద్యామండలి చేపట్టకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రైవేటు సంస్థలకు ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వ

మిగతా 2లో

# 20, 21న రాష్ట్రపతి తిరుపతి, తిరుమల పర్యటన


- భారత రాష్ట్రపతి పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావు ఉండరాదు
- జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్
- బందోబస్తు పక్కాగా నిర్వహణ
- ఎస్పీ సుబ్బరాయుడు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఈనెల 20, 21వ తేదీలలో భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము తిరుపతి జిల్లాలో రెండు రోజులు పర్యటించనున్న నేపథ్యంలో చిన్నపాటి లోపాలకు కూడా తావివ్వరాదని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు సంయుక్తంగా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్‌హాల్‌లో భారత రాష్ట్రపతి తిరుపతి తిరుమల పర్యటన సందర్భంగా సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, ఎస్పీ సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాష్ట్రపతి రెండు రోజుల తిరుమల, తిరుపతి పర్యటనలో భాగంగా ఈనెల నవంబర్ 20న మధ్యాహ్నం 3.25 గం.లకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి రోడ్డు మార్గాన 3.35 గంటలకు బయలుదేరి 3.55 గం.లకు తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారని తెలిపారు. శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనం




అనంతరం 4.30 గం.లకు బయలుదేరి 5.20 గం.లకు తిరుమల శ్రీపద్మావతి అతిథి గృహానికి చేరుకుని రాత్రికి బస చేయనున్నారని తెలిపారు. మరుసటి రోజు 21వ తేదీ ఉదయం 9.20 గంటలకు శ్రీవరాహస్వామిని దర్శించుకుంటారని,అనంతరం 10గంటలకు తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారన్నారు. శ్రీవారి దర్శనానంతరం ఉదయం 10.50 గంటలకు తిరుమల నుండి బయలుదేరి 11.50 గంటలకు తిరుపతి విమానాశ్రయం చేరుకుని హైదరాబాద్ తిరుగు ప్రయాణం

మిగతా 2లో


8 లో


# అశేష జనావాహిని మధ్య త్రిశూల స్నానం

వైభవంగా ధ్వజావరోహణం ముగిసిన ముక్కంటి వార్షిక బ్రహ్మోత్సవాలు

# ఇండోర్ స్టేడియంకు నారా రామ్మూర్తి నాయుడు పేరు

- చంద్రగిరి నియోజకవర్గంలోని క్రీడాకారులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తాం
- కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం చంద్రగిరి ప్రజలకు మరో సువర్ణ అవకాశం
- ఎమ్మెల్యే పులివర్తి నాని

4 లో



## వేలం ద్వారా 3.21లక్షలు ఆదాయం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ఎక్సైస్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీజ్ చేసిన వాహనాలను సోమవారం స్టేషన్ ఆవరణంలో ఏ ఈ ఎస్ కృష్ణ కిషోర్ రెడ్డి సమక్షంలో సిఐ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో 38 వాహనాల గాను 11వాహనాలను వేలం ద్వారా అమ్ముడు పోయాయని వాటి ద్వారా3,21,800 రూపాయలు ఆదాయం చేకూరిందని, ఈ ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాలో జమ చేస్తామని సీఐ తెలిపారు.

## బంగారు కుటుంబాలను దత్తతకు ముందుకొచ్చిన ఎన్ఆర్ఐ సుబ్రహ్మణ్యం రాజు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి 4లో భాగంగా పలు బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటానని జిల్లా కలెక్టర్‌ని సోమవారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల ద్వారా తాను కూడా ఎంతో కొంత సహాయం అందించాలనే ఉద్దేశంతో వారి యొక్క అభిప్రాయాలను పారిశ్రామికవేత్త ఎన్ఆర్ఐ సుబ్రహ్మణ్యం రాజు జిల్లా కలెక్టర్ ను కలిసి వ్యక్తపరిచారు. ఎన్ఆర్ఐ సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో గతంలో తన స్నేహితుడు అయిన మహమ్మద్ అరీఫ్, కడప వారు మార్గదర్శకునిగా మారి బంగారు కుటుంబంలో భాగంగా తిరుపతి జిల్లా మీద మక్కువతో తిరుపతి జిల్లాలో ఒక గ్రామాన్ని దత్తత తీసుకున్నారని తెలిసి సంతోష పడ్డానని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ఆర్ఐ సుబ్రహ్మణ్యం రాజు తీసుకున్న నిర్ణయాలను అభినందిస్తూ ఇలాంటి వారిని రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఎప్పుడు ప్రోత్సహిస్తూ ఉంటుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలను చేయుటకు మంచి మనసు కలిగి ఉండాలని, ప్రభుత్వం తరపున ఎలాంటి సహాయ సహకారాలు అందించుటకు ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటుందని తెలిపారు.



## అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించండి :కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** వ్యవసాయ అధికారులు బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్‌ను జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో వ్యవసాయ సిబ్బంది జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సిబ్బంది, అధికారులు, స్నేహపూరిత వాతావరణంలో పౌరులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు.జర్నలిజం పేరుతో ఉద్యోగులను వేధించడం తగదని, అలా బ్లాక్ మెయిల్ చేసే విలేకరులపై తగిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడటం, వారిని బ్లాక్ మెయిల్ చేయకుండా కార్యాలయంలోని సిబ్బంది నిర్భయంగా పనిచేసుకునే వాతావరణం కల్పించడం తన బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. ఇద్దరు స్థానిక పాత్రికేయులు కార్యాలయంలోని మహిళా ఉద్యోగులతో సహా ప్రభుత్వ ఉద్యోగులను పదేపదే బ్లాక్ మెయిల్ చేశారని, బెదిరించడానికి ప్రయత్నించారని తన దృష్టికి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. ఈ సంఘటనపై పూర్తి స్థాయిలో విచారించి ఆ ఇద్దరులో ఒకరు అక్రిడిటేషన్ కార్డు కలిగిన వారు వారి కార్డును రద్దు చేశామన్నారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమం నందు పైఇద్దరు జర్నలిస్టులపై ఫిర్యాదులు అందిన వాటిపై సమగ్ర విచారణ చేయవలసిందిగా చిత్తూరు ఆర్డిఓను ఆదేశించామన్నారు.



## మొదలియార్ వెల్ఫేర్ డెవలప్మెంట్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా శ్రీకాంత్



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మొదలియార్ వెల్ఫేర్ డెవలప్మెంట్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా బిసి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీకాంత్ ఎన్నికయ్యారు. ఆయనకు పట్టణంలోని పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు మొదలియార్‌లు అభినందనలు తెలిపారు.

## యూరియా కోసం రైతులు అధైర్య పడొద్దు : ఏడీఏ

**బాలాయపల్లి, మేజర్‌న్యూస్:** రైతులు యూరియా కోసం అధైర్య పడాల్సిన అవసరం లేదని వ్యవసాయశాఖ ఎడిఎ అనసూయ అన్నారు. సోమవారం మండలంలోని నిడిగల్లు సొసైటీ అధ్యక్షులు ఆది వెంకటకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలోనిడిగల్లుసొసైటీలో యూరియా పంపిణీ చేశారు. రాయి సత్యనారాయణలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ యూరియా కోసం రైతులు ఎలాంటి అపోహలు పడొద్దు అన్నారు. అనంతరం సొసైటీ అధ్యక్షులు వెంకట కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సహకారంతో యూరియా కొరత లేకుండా చేస్తామన్నారు.యూరియా కార్డు పొందిన ప్రతి రైతుకు యూరియా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అదికారిణి విజయలక్ష్మి, సొసైటీ సభ్యులు రామ్మోహన్ నాయుడు. రాంబాబు, గాజులపల్లి నీటి సంఘం అధ్యకులు దాసరి కోటేశ్వరావు, కాలగంద నీటిసంఘం అధ్యక్షులు వయ్యావూరు పెంచలయ్య. మారెళ్ల వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.



## స్పాట్ అడ్మిషన్లు...గోవిందా

(మొదటిపేజీ తరువాయి)

యూనివర్సిటీలను నిర్వీర్యం చేసే ప్రయత్నంలో భాగంగా ఉన్నత విద్యామండలి కక్షపూరితంగా వ్యవహరిస్తోందని విద్యార్థి సంఘాలు, వర్సిటీలలోని బోధన, బోధనేతర సిబ్బంది మండిపడుతున్నారు. ఈ ఏడాది స్పాట్ అడ్మిషన్లు ఉండవనే సంకేతాలు ఇప్పటికే వర్సిటీ అధికారులకు ఉన్నత విద్యామండలి సూచన ప్రాయంగా తెలియజేసినట్లు సమాచారం.

**ర్యాగింగ్ భూతంతో అడ్మిషన్లపై ప్రభావమేనా.?**

ఎస్వీయూ ఇటీవల సాక్షాత్తు అధ్యాపకులే సీనియర్లను ప్రోత్సహించి నూతనంగా పీజీలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులను ర్యాగింగ్ చేయమని ప్రోత్సహించారు. దీంతో ఇప్పటికే ఎస్వీయూలో పలు పీజీ కోర్సులలో అడ్మిషన్లు పొందిన జూనియర్ విద్యార్థులు వర్సిటీలో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. అలాగే వర్సిటీ స్పాట్ అడ్మిషన్లు చేపట్టినా కనీసం 5శాతం మంది కూడా వర్సిటీలో స్పాట్ అడ్మిషన్లపై మొగ్గు చూపుతారా అనే అనుమానం వర్సిటీ అధికారులు, అధ్యాపకులలో నెలకొంది. దీంతో ఎస్వీయూలో ఈ ఏడాది అన్ని పీజీ కోర్సులలోనూ కనీసం 50శాతం అడ్మిషన్లు జరుగుతాయనే నమ్మకం లేదని విద్యార్థి సంఘాలు, అధ్యాపకులు, సాక్షాత్తు వర్సిటీలో ఉన్నత స్థాయిలో పనిచేస్తున్న అధికారులు సైతం అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## 20, 21న రాష్ట్రపతి తిరుపతి, తిరుమల పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

కానున్నారని తెలిపారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ వారు స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ, ఫుడ్ సేఫ్టీ, ఏపీ ఎస్పీడీసీఎల్ విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, శానిటేషన్ ఏర్పాట్లు, కాన్వాయ్ వెహికల్స్ ఏర్పాటు, ఎయిర్ పోర్ట్ నందు విఐపి లాంజ్ తదితరాల ఏర్పాటు, ప్రోటోకాల్ అంశాలు తదితర విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున బందోబస్తు పక్కాగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండరాదు అని పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి, అదనపు ఎస్పీ రవి మనోహరాచారి, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్డిఓలు రామ్ మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, డిఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్, ఆర్అండ్ బి ఎస్.సి రాజా నాయక్, డిపిఓ సుశీల దేవి, డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, ఇతర జిల్లా అధికారులు, ఎయిర్పోర్ట్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ సమావేశంలో సమస్యలే, సమస్యలు

**వాకాడు మేజర్‌న్యూస్:** వాకాడు మండల పరిషత్ కార్యాలయంలోని స్త్రీ శక్తి భవనంలో సోమవారం ఎంపీపీ అనసూయమ్మ ఆధ్వర్యంలో ఎంపీడీవో సాయిప్రసాద్ అధ్యక్షతన సాధారణ సర్వసభ సమావేశం జరిగింది. మండలంలోని హౌసింగ్ బిల్లులు సకాలంలో రాలేదని, రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని, యూరియా వలన రైతులకు ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పనులు జరగడం లేదని నాయకులు సమస్యలు లేవదీశారు. ఎంపీడీవో సాయి ప్రసాద్ మాట్లాడుతూ నేను, తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ లు ఇద్దరము కొత్తగా వచ్చామని తెలియజేశారు, సర్వసభ సమావేశంలో నాయకులు పలు సమస్యలు తీసుకురావడం జరిగిందని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు, ఎంపీపీ సలహాదారుడు కొడవలూరు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయని, సముద్రం తీరాన నివసిస్తున్న బాధితులను వెంటనే ఆదుకోవాలని తెలిపారు. సమస్యలు పునరావృతం కాకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. తీర ప్రాంత గ్రామాలలో ప్రజలు పని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కనీస సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ సాధారణ సర్వసభ సమావేశంలో తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఏఎంసి చైర్ పర్సన్ ప్రమీల, జడ్పిటిసి సభ్యులు రామకృష్ణ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట రమణయ్య, నిర్మల, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, సర్పంచులు సిద్ధారెడ్డి మధుసూదన్ రెడ్డి, నాగరాజు, కిషోర్ కుమార్, విజయ్ రెడ్డి, రవణమ్మ, ఎంఈఓ నసీం అలీ, పంచాయతీరాజ్ ఏఈ కిరణ్, ఆర్డబ్ల్యూసీఐ సుమాంజలి, ఏపీవో విజయ, ఏపిఎం పోలమ్మ, ట్రాన్స్కో చేయి విజయలక్ష్మి, సిడిపిఓ మునికుమారి, హౌసింగ్ ఏఈ భాస్కర్, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వాలమేడులో కోటి సంతకాల కార్యక్రమం

**వాకాడు, మేజర్‌న్యూస్:** వైకాపా అధిష్టానం మేరకు వాకాడు మండలం వాలమేడు గ్రామంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేక నిరసనగా కోటి సంతకాలు చేశారని ఎమ్మెల్సీ మేరిగ మురళి ధర్ అన్నారు. సోమవారం వాకాడు మండలం వాల మేడు, జమీన్ కొత్తపాలెం పంచాయతీలకు సంబంధించి వాల మేడు గ్రామంలోని మెడికల్ కాలేజీల వ్యతిరేక నిరసన కోటిసంతకాలు కార్యక్రమం జరిగింది. మురళీధర్ మాట్లాడుతూ వైకాపా హయాంలో జగన్మోహన్ రెడ్డి చేసిన పథకాలుఇప్పటికీ ప్రజలు మర్చిపోలేరన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలోని 17 ప్రభుత్వమెడికల్ కాలేజీలను తీసుకొచ్చారని, కూటమిప్రభుత్వం వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం వలన పేద విద్యార్థులు విద్యకు దూరమవుతారన్నారు. వైకాపా అధిష్టాన మేరకే రాష్ట్రమంతటా మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిరసనగా కోటి సంతకాలతో జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో త్వరలో రాష్ట్ర గవర్నర్‌ను కలవడం జరుగుతుందన్నారు. 29లో వైకాపా అధికారంలోకి వచ్చిన వెంటనే అవినీతిపై జల్లెడ పడతామన్నారు. మెడికల్ కాలేజీల వ్యతిరేకంగా వాకాడు నుండి 1000 బైకులు, వంద కార్లతో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొడవలూరు దామోదర్ రెడ్డి, వైకాపా మండల కన్వీనర్ సుధాకర్ నాయుడు, శ్రీనివాసులు రెడ్డి, సంపత్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు రామకృష్ణ కోట వాకాడు చిట్టమూరు మండలాల వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండల పరిధిలోని చెక్కునత్తం పంచాయతీ దోలగుట్ట గిరిజనవాడలో మౌలిక వసతుల కల్పనకు సోమవారం సచివాలయ అధికారులు స్థానిక టీడీపీ నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో సమావేశమై గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మణి తెలిపారు.



## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థినులు ఎంపికపై హర్షం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** చిట్టమూరు మండలం అరవపాలెంలోని సన్నారెడ్డి బాలకృష్ణారెడ్డి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై పాల్గొనడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో నిర్వహించిన పోటీలలో రాణించిన సింధు, నీలిమలు పులివెందులలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడంపై పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. మ్యాజిక్‌బస్ ఇండియాఫౌండేషన్ మాండలెజ్ కంపెనీ సహకారంతో శిక్షణనిచ్చిన కోచ్ చైతన్య, వ్యాయామ ఉపాధ్యాయులు నరేంద్రలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికై పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.




## ఉడతావారిపాళెంలో యూరియ పంపిణీ

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వల్లిపేడు గ్రామ పంచాయతీలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. సోమవారం ఉదయం వల్లిపేడు సచివాలయం రైతు సేవ కేంద్రం వద్ద వల్లిపేడు, పల్లమాల గ్రామ రైతులకు యూరియా పంపిణీ చేయడమైనది. సదరు కార్యక్రమంలో కూటమి నాయకులు, వ్యవసాయ (అగ్రికల్చర్) సహాయకులు రవి కుమార్ పాల్గొనడం జరిగింది.



## మండలంలోని చెరువుల పరిస్థితులను పున:పరిశీలించండి

### జిల్లా యంత్రాంగానికి కేవిబి పురం మండల ప్రజల విజ్ఞప్తి

**కేవీబీపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఓల్లూరికి సంబంధించినటువంటి రాయల చెరువు తెగిపోవడంతో ఐదు గ్రామాలకు విపత్కర పరిస్థితి ఏర్పడిందని ప్రజలు వాపోవడం జరిగింది. ఈ వరద ముంపు ప్రాంతాలు అయినటువంటి కలతూరు, కలతూరు హరిజనవాడ అలాగే పాతపాలెం గ్రామం ఎప్పుడూ ఎదుర్కొనటువంటి పరిస్థితులను మిగిల్చాయని ఇప్పటికీ అక్కడ ఉన్నటువంటి ప్రజలు సామాన్య పరిస్థితికి కోలుకోలేక పోతున్నారని చెప్పడం జరిగింది. ఇదిలా ఉండగా అదే రీతిలో కేవీబీపురం మండలంలోని ప్రతి మారుమూల గ్రామాల చిన్న, పెద్ద అలాగే కాలంగి రిజర్వాయర్లను, చెరువుల స్థితిగతుల పరిస్థితులపై ఇకనైనా జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహించి సమీక్షించాలని కోరారు. ప్రతి చెరువుల, డ్యాములు యొక్క నిర్వహణల మరియు చెరువు గట్టుల నాణ్యతను పరిశీలించి ఏవైనా చిన్నపాటి లేక పెద్ద సమస్యలను ముందే గ్రహించి ఆ సమస్యలను పూరించే విధంగా ముందుండాలని ప్రజల కోరారు. రాయల చెరువు తరహాలోనే ఎస్ఎల్.పురం నందు పెద్ద ఎత్తున చెరువు ఉందని ఈ చెరువు నాణ్యతను పరిశీలించాల్సిన అవసరం ఉందని అక్కడ ఉన్నటువంటి ప్రజలు చెప్పడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ జిల్లా యంత్రాంగం తక్షణం ముందుచూపుతో ఇలాంటి పరిస్థితులు రాకుండా కేవిబి.పురం మండలంలోని చెరువుల యొక్క పరిస్థితులు, స్థితిగతులను పరిశీలించి కాపాడాలని కోరారు.

## పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయొద్దు

**రొంపిచెర్ల-మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేయరాదని వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి కోటా వెంకటరమణ అన్నారు. సోమవారం మండలంలోని బొమ్మయ్యగారిపల్లి గ్రామ పంచాయతీ రామచంద్రపురం కాలనీలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయడానికి చూస్తుందన్నారు. వైద్య కళాశాలలను ప్రయివేటీకరించడం అంటే పేదలకు విద్య, వైద్యం దూరం చేయడమేనన్నారు. ప్రైవేట్‌పరం చేయడాన్ని ఆపకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలకు పెండింగ్ బిల్లులను మంజూరు చేసి పూర్తి చేయాలన్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్య అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మైనార్టీ విభాగ కార్యదర్శి సైఫుల్లా ఖాన్, వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ గ్రీవెన్స్ అధ్యక్షులు నూరేషా, వైఎస్ఆర్సీపీ నాయకులు రవికుమార్, ఇజాజ్, రఫీ, నరసింహులు, నరేష్, కిషోర్, మస్తాన్, ఇషాకాలి, రియాజ్, ఫరీద్, ఖాజావలి, చోట్లు, ముబారక్, వి.రవి, డి.రవి, బాబు, మహిళలు పాల్గొన్నారు.



## గుడిమల్లంలో భక్తులకు స్వాగతం పలికిన దేవస్థానం అధికారులు

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో నుంచి ఆలయం దర్శనం బస్సు శ్రీకాళహస్తి గుడిమల్లం, అప్పలాయగుంట వకుళ మాత ఆలయం తదితర ఆలయాలకు వెళ్లే బస్సు సర్వీసును గుడిమల్లంలో ఆలయ ఈఓ రామచంద్రారెడ్డి, మాజీ చైర్మన్ బత్తల గిరిబాబు నాయుడుల స్వాగతం పలికారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రిసీవ్ చేసుకుని దర్శనాలు చేయించి, త్వరితగతిన ప్రయాణికులను ఇబ్బంది లేకుండా పంపడం జరిగింది. గుడిమల్లం మాజీ సర్పంచ్ పద్మనాభ నాయుడులు భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు.




## మాజీ మంత్రి కాకాణికి జన్మదిన శుభాకాంక్షలు వైకాపా నాయకులు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి వైయస్సార్సీపి ఇంటలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వర ప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్వి సుబ్రహ్మణ్యం రెడ్డిలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం హైదరాబాదులోని మాజీ మంత్రి నివాసంలో కలుసుకొని కాకాణికి 60వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, కూటమి ప్రభుత్వం వైఫల్యాలు,వైసీపీ నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలపై జరుగుతున్న అక్రమ అరెస్టులు, రాష్ట్ర ప్రజలలో కూటమిపై ఉన్న వ్యతిరేకతను గూర్చి సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని కూడా ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఈనెల12వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి చేపట్టిన ర్యాలీని అన్ని అనుబంధ విభాగాలు కలిసి,ర్యాలీని విజయవంతం చేసి, రాష్ట్రవ్యాప్తంగా రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలకు విద్యార్థులకు అవగాహన కల్పించి, మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని కాకాణి కోరినట్లు కూడా తెలిపారు.



## ఊపందుకున్న కోటి సంతకాల కార్యక్రమం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ కళాశాలల ప్రైవేటీకరణ కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను అడ్డుకొని, ప్రజలకు మంచి చేయడానికి వైసీపీఅధినేత జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన కోటి సంతకాల ఉద్యమం కార్యక్రమానికి ఒక ఊపు అందుకొని అడుగడుగున విశేషమైనస్పందన లభిస్తుందని మండల యువజన విభాగ అధ్యక్షులు సాగి జితేంద్రనాయుడు అన్నారు. సూళ్లురుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి కిలివేటి సంజీవయ్య, ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ చైర్మన్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని చింతపూడి పంచాయతీలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం, విద్యను అందించాలని సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తనపాలనలో 17 మెడికల్ కాలేజీలను తీసుకువస్తే, కూటమి ప్రభుత్వం వాటిని ప్రజలకు దూరం చేసి దుర్మార్గానికి పూనుకుందని ధ్వజమెత్తారు. లక్షల విలువ చేసే ప్రభుత్వ భూములను పిపిపి విధానంలో తన తాబేదారులకు కట్టుబెట్టేందుకు సీఎం చంద్రబాబు బరితెగించారని దుయ్యబట్టారు. నాలుగు పర్యాయలుగా సీఎంగా ఉంటూ రాష్ట్రానికి ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ కూడా తేలేని చంద్రబాబు నాయుడు జగనన్న పాలనలో తీసుకువచ్చిన 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసేందుకు హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రంలో పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలన్న మహా నాయకుల కలలను, వారి ఆశయాలను గత వైసిపి ప్రభుత్వం సాకారం చేసేందుకు పూనుకుందన్నారు. అయితే కూటమి నేతలు ఎన్నికల ముందు మాయమాటలు, అబద్ధాలు, మోసాలతో గద్దెనెక్కి రాష్ట్ర ప్రజలను నట్టేట ముచ్చేందుకు నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు కన్నలి బాలాజీ, మాజీ వాలంటీర్లు ప్రకాష్, సురేష్, మునిరాజ, సుప్రియ, నాగమణి, రాంబాబు, దినేష్, వెంకయ్య, మాతయ్య, వెంకటేష్,చంద్రయ్య, కొండయ్య పాల్గొన్నారు.



## రాష్ట్రంలో మానవత్వం లేని ప్రభుత్వం పాలిస్తోంది

### కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతా మోహన్ ధ్వజం

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో మానవత్వం లేని కూటమి ప్రభుత్వం పాలిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ మండిపడ్డారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కేవీబి.పురం మండలంలోని రాయలచెరువుకు గండిపడి ఆ నీరు మొత్తం కళత్తూరు దళితవాడ మొత్తం మునిగిపోయి అక్కడి ప్రజలు సర్వస్వం కోల్పోయారని, అయినా ప్రభుత్వంలోని ఒక్క మంత్రి కూడా ఇక్కడికి రాకపోవడం దారుణమన్నారు. పెట్టుబడుల పేరుతో ప్రత్యేక విమానాల్లో ఇతర దేశాలు తిరిగి వచ్చే ముఖ్యమంత్రి చంద్రబాబు కానీ, ఆయన కుమారుడు మంత్రి లోకేష్ గాని దళితుల దీనగాథను చూడటానికి రాలేదని ధ్వజమెత్తారు. ఇంకో పెద్దాయన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక విమానాల్లో వచ్చి హెలికాప్టర్లలో తిరిగి ఏనుగులను, ఎర్రచందనాన్ని చూసి వెళ్ళాడే తప్ప ఎస్సీల వైపు కనీసం తొంగి చూడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 50 ఏళ్లుగా నా విద్యార్థి దశ నుంచి ఎర్రచందనం స్మగ్లింగ్ జరుగుతోంది. ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయం బట్టే స్మగ్లింగ్ను ఆపవచ్చు అన్నారు. ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రత్యేక విమానంలో తిరగడం తగదన్నారు. కళత్తూరు దళితువాడ ప్రజలకు ప్రభుత్వం చేసిన సహాయం శూన్యమన్నారు. తాను గడపగడపకు వెళ్లి ప్రజల్ని పరామర్శించి వారి బాధలు వినడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను తక్షణం పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దళితులు, బీసీలు, మైనార్టీల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. కళత్తూరులో 30 ఏళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప టిడిపి వైసిపి ప్రభుత్వాలు చేసింది శూన్యమన్నారు. స్టేషన్ లాంటి ఎన్నికల అధికారులు ఇప్పుడు ఎన్నికల కమిషన్‌లో లేరన్నారు. ఇజ్రాయిల్ టెక్నాలజీతో ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపిగౌడ్, రవి, తేజోవతి, శాంతి యాదవ్, ముని శోభ, సమీవుల్లా, రావణ్, వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.




## అరికట్లకు బీజేపీ నాయకులు శుభాకాంక్షలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోనీ ప్రధాన శివాలయం మూలస్థానేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా ఎంపికైన బిజెపి నాయకుడు అరికట్ల బాలకృష్ణమ నాయుడుకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం బాలకృష్ణమ నాయుడుని గూడూరు రెండోపట్టణంలోని బిజెపి కార్యాలయంలో గూడూరు అర్బన్ మండల బిజెపి అధ్యక్షులు కె.దయాకర్ బాలకృష్ణమ నాయుడుని మర్యాద పూర్వకంగా కలిసి శారవాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. దయాకర్ మాట్లాడుతూ గూడూరు అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులుగా, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులుగా పార్టీకి సేవలు అందిస్తున్న సీనియర్‌నాయకుడు అరికట్ల బాలకృష్ణమ నాయుడుని కూటమి ప్రభుత్వంలో భాగంగా బిజెపికి చెందిన ఆయనను మూలస్థానేశ్వర స్వామి దేవాలయం ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా ఎంపిక చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు. తమ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులను మూలస్థానేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్‌గా ఎంపిక చేసేందుకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బాలకృష్ణమ నాయుడుని దయాకర్ ఆధ్వర్యంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ గౌడ్, కోశాధికారి నిరంజన్ యువమోర్చా నాయకులు శివకుమార్, శీనులు శుభాకాంక్షలు తెలిపారు.





## పిజిఆర్ఎస్ ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించండి

**– నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** "ప్రజా సమస్యల పరిష్కారం వేదిక" కార్యక్రమంలో వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ చెప్పారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో పీజీ ఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నగరపాలక పరిధిలోని పలువురు తమ సమస్యలపై అర్జీలు సమర్పించగా.. సదరు సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అర్జీలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి సమస్యలు పరిష్కరించాలని, పరిష్కరించిన సమస్యలపై సకాలంలో నివేదికలు అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎసీపీ నాగేంద్ర, ఎంహెచ్వో డా. లోకేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మహా కుంభాభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే గురజాల





**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంలో ఏఎల్ పురం గ్రామంలో సోమవారం జరిగిన మహాగణపతి దేవస్థాన మహా కుంభాభిషేకంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. కుంబాభిషేకం కోసం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేను గ్రామస్తులు, స్థానిక నాయకులు పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. గణపతిని దర్శించుకుని ,మంగళహారతితో పూజలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు. సింగల్ విండో చైర్మన్ ప్రతాప్ నాయుడు మండల ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం, స్థానిక సర్పంచ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక, ఆధ్యాత్మిక సేవలో తరించండి - దేవస్థానం ఇఓ బాపిరెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సామాజిక, అధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విధిగా పాల్గొనాలని శ్రీకాళహస్తీశ్వ రాలయ ఇఓ బాపిరెడ్డి కోరారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 75 వ ఫౌండేషన్ డే సెలబ్రేషన్స్ లో భాగంగా జిల్లా రోవర్ కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు, జిల్లా ట్రైనింగ్ కమీషనర్ జి. వెంకటేశ్వర్లు, రాష్ట్ర సహాయ కార్యనిర్వాహక కమీషనర్ కోటేశ్వరరావులు ఇఓ బాపిరెడ్డి ను కలసి ఫౌండేషన్ స్టిక్కరు, మెమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ శ్రీకాళహస్తి ఆలయంలో గత 30 సంవత్సరాలుగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తులకు సేవలందిస్తున్నట్లు ఇఓకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్లు మహేంద్ర, అజారుద్దీన్, విద్యాసాగర్, మణికంఠ, సుబ్రహ్మణ్యం, ధనుష్ పాల్గొన్నారు.

## ఫిర్యాదులు ఉన్న వారిని పక్కనపెట్టి.. మిగిలిన వారికి ప్రమోషన్స్ కల్పించండి

**–ఐఈఈఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు ఏ. శ్రీనివాసులు**

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఫిర్యాదులు ఉన్న ఇద్దరిని పక్కనపెట్టి మిగిలిన వారికి ప్రమోషన్స్ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ సర్వీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీఐఈఈఎస్ఎ) రాష్ట్ర అధ్యక్షుడు అవ్వారు శ్రీనివాసులు ఆర్జెడీకి అసోసియేషన్ తరపున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జోన్ -4 కు సంబంధించిన సీనియర్ అసిస్టెంట్ ప్రమోషన్స్ కోసం కౌన్సిలింగ్ జరిగిందన్నారు. చిత్తూరు జిల్లాకు సంబంధించి ఇద్దరు వ్యక్తుల మీద ఫిర్యాదులు ఉండటంవల్ల జోన్-4 సంబంధించిన లిస్టు మొత్తం ఆపడం జరిగిందని,ఇలా చేయడం సబబు కాదన్నారు. ఇస్తే అందరికీ ఇవ్వాలి లేకుంటే అందరికీ ఆపేయాలని కొందరు ఉద్యోగులు ఆర్జేడిని తప్పు దారిపట్టిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. మరో అధికారి ఒక్క అడుగు ముందుకేసి ఆర్జెడిని బ్లాక్మెయిల్ చేస్తున్నారని తెలిసిందన్నారు. పాత జిల్లాల ప్రకారం అన్ని జిల్లా అధ్యక్షులు ఆర్జెడీకి అలాగే అసోసియేషన్ వారికి లెటర్ పెట్టడం జరిగిందన్నారు. నాలుగు జిల్లాల అధ్యక్షుడి రెఫెరెంటేషన్ తీసుకుని రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడైన తాను ఆర్జెడీకి రిఫ్రెంటేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. అబ్జెక్షన్ ఉన్న వారిని మాత్రం పక్కనపెట్టి మిగిలిన అందరికీ ప్రమోషన్లు ఇవ్వాలని తాను అసోసియేషన్ తరపున లెటర్ ఇవ్వడం జరిగిందని ఆయన వివరించారు.

## ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పై టీటీడీ అదనపు ఈఓ సమీక్ష



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో ఉన్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పై సోమవారం ఉదయం టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను మరింత అభివృద్ధి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్శన క్యూలైన్ల నిర్వహణను మరింత పటిష్టం చేసేందుకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు, లోపల, బయట క్యూలైన్లలోని సీసీ కెమెరాలను ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. విజిలెన్స్, వైకుంఠం, ఆలయ సిబ్బంది క్యూలైన్ లో భక్తుల సంఖ్య, కదలికలపై గణాంకాలను ఎప్పటికప్పుడు విశ్లేషించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఇందుకు ఐటీ విభాగానికి కావాల్సిన అన్ని సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. కార్య ఫౌండేషన్ ఇప్పుడున్న సాఫ్ట్ వేర్ ను రివ్యూ చేసి మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందుకు ఆ సంస్థకు కావాల్సిన పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు వైకుంఠం, విజిలెన్స్ సిబ్బంది అందించాలని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పై ప్రతివారం సమీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఐటీ జీఎం ఫణి కుమార్ నాయుడు, డిప్యూటీ ఈవో లోకనాథం, వెంకటేశ్వర నాయుడు, కార్య ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు జయ ప్రసాద్, రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రూ.16 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వైద్య సేవల సహాయార్థం లబ్ధిదారులకు రూ.16 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పంపిణీ చేశారు. సోమవారం ఎమ్మెల్యే ప్రజాదర్బార్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అనారోగ్య కారణాలతో వివిధ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం కోసం చిత్తూరు ఎమ్మెల్యే ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు వైద్య సాయం కోసం ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో సీఎం సహాయనిధి ద్వారా సహాయం చేస్తున్నట్లు చెప్పారు. లబ్ధిదారులను పేరుపేరునా పిలిచి వారి ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకుని చెక్కులను అందించారు. చిత్తూరు అర్బన్ - 15 మంది, రూరల్ 2, గుడిపాల 1 చొప్పున మొత్తం 19 మందికి రూ.16,00,653 పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటరీ తెదేపా అధ్యక్షుడు సీఆర్



రాజన్, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనురాధ, నాయకులు సుబ్బా నాయుడు, మోహన్ రాజ్, గిరి, సీఎం విజయ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం క్రీడాకారులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తాం

- **ఇండోర్ స్టేడియంకు కీర్తిశేషులు నారా రామ్మూర్తి నాయుడు పేరు**
- **కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం**
- **చంద్రగిరి ప్రజలకు మరో సువర్ణ అవకాశం – ఎమ్మెల్యే నాని**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, నిరంతరం ప్రజా సమస్యలను పరిష్కరించే ప్రభుత్వమని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని పేర్కొన్నారు. చంద్రగిరిలో పార్క్ , ఈట్ స్ట్రీట్ లకు స్థానిక నాయకులతో కలిసి స్థలాలను ఎమ్మెల్యే పులివర్తి పరిశీలించారు. రాయలపురం పంచాయతీ జాతీయరహదారి ఆనుకొని నాగాలమ్మ మలుపు వద్ద వున్న స్థలం పరిశీలించి.... చేపట్టాల్సిన పనులు గురించి సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే తెలియజేశారు. పిల్లలకు ఆటవిడుపు, పెద్దలకు సాయంత్రం సమయంలో విశ్రాంతి, జాతీయ రహదారిలో ప్రయాణించే వాహనదారులకు భోజనాలు చేయడానికి ఈట్ స్ట్రీట్ ఏర్పాటుకు అనుగుణంగా ఉండే విధంగా మ్యాప్ సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన విధానాలతో మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. చంద్రగిరి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నూతనంగా నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం పనులు ఎమ్మెల్యే పులివర్తి నాని, శాప్ చైర్మన్ రవి నాయుడు సంయుక్తంగా పరిశీలించారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చేసిన ఎమ్మెల్యే,





శాప్ చైర్మన్ లకు స్థానిక కూటమి నాయకులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ సుమారు 1 కోటి 50 లక్షల రూపాయలతో ఇండోర్ స్టేడియం నిర్మిస్తున్నట్లు తెలిపిన ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వం క్రీడారంగాన్ని నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ఇండోర్ స్టేడియం కు శాప్ చైర్మన్ రవి నాయుడు ద్వారా అదనపు నిధులను కూడా సమకూర్చే ప్రయత్నం చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి క్రీడాకారులకు అన్ని రకాల ప్రోత్సాహకాలు అందిస్తుందని చెప్పారు .చంద్రగిరిలో జాతీయ క్రీడా ప్రాంగణంలా అత్యాధునిక సదుపాయాలతో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేస్తామని తెలిపారు. అన్ని రకాల క్రీడాకారులకు ఈ ఇండోర్ స్టేడియం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గంలోని మిగతా మండలాలలో కూడా క్రీడాకారులకు ప్రత్యేక స్థలం కేటాయించి సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇండోర్ స్టేడియం పనులు డిసెంబర్ నెలలో పూర్తి చేయాలని... కాంట్రాక్టర్‌కు కొన్ని సూచనలు సలహాలు ఎమ్మెల్యే, శాప్ చైర్మన్ రవినాయుడు ఇచ్చారు. అంతకుముందు జరుగుతున్న పనుల నాణ్యతను శాప్ చైర్మన్ రవి నాయుడుతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక విజ్ఞానంతో పరిశోధనల్లో ప్రగతి

**– ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య మధుమూర్తి**




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** విశ్వవ్యాప్తంగా నిత్యం కొత్తపుంతలు తొక్కుతున్న సాంకేతిక విజ్ఞానాన్ని సరైన విధానంలో సద్వినియోగం తద్వారా పరిశోధన రంగంలో మరింత ప్రగతిని సాధించవచ్చని ఏపీ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య కొత్త మధుమూర్తి అన్నారు. ఎస్వీయూ భౌతికశాస్త్ర విభాగం, ముంబయిలోని వెస్టర్న్ రీజనల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ సెంటర్, ఢిల్లీలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఫ్యాకల్టీ కోసం ల్యాబొరేటరీ పరికరాల ఆపరేషన్ మెయింటెనెన్స్ పై ఒక వారం పాటు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం డిసెంబర్ 15 నుంచి 19 వరకు భౌతికశాస్త్ర విభాగంలో జరగనుంది. ఈ సందర్భంగా ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ఆచార్య విజయభాస్కరరావు, ఛైర్మన్ ఆచార్య మధుమూర్తి కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను సోమవారం విడుదల చేసి మాట్లాడారు. ఈ తరహా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ఉన్నత విద్యా రంగంలో సాంకేతిక ప్రావీణ్యాన్ని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

**కోట్లలో వర్సిటీలకు పరిశోధన పరికరాలు:** రాష్ట్రవ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలకు కోట్ల రూపాయలు విలువ చేసే పరిశోధన పరికరాలు అందుబాటులో ఉన్నాయని ఇతర విద్యా సంస్థల్లో ఉన్న ఖరీదైన పరికరాలు చిన్నపాటి లోపాల కారణంగా వాడుకలో లేకుండా పోతున్న నేపథ్యంలో, ఈ కార్యక్రమం ద్వారా అధ్యాపకులు, సాంకేతిక సిబ్బందికి పరికరాల ఆపరేషన్, కాలిబ్రేషన్, నిర్వహణ, మరమ్మతులపై సమగ్ర శిక్షణ లభిస్తుందని ఛైర్మన్ ఆచార్య మధు మూర్తి తెలిపారు. వైస్ ఛైర్మన్ ఆచార్య విజయభాస్కరరావు మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ల్యాబొరేటరీ పరికరాల వినియోగ సామర్థ్యం, ఆయుష్షు, నిలకడతనం పెరుగుతాయని, దీని ఫలితంగా శాస్త్రీయ విద్య, పరిశోధన నాణ్యత గణనీయంగా మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య దేవప్రసాద్ రాజు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు డా. పి.చంద్రశేఖర్, డా.పి.చెంగయ్య, డా.ఎం.హరి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

# అశేష జనావాహిని మధ్య త్రిశూల స్నానం

**– వైభవంగా ధ్వజావరోహణం**
**– ముగిసిన ముక్కోటి వార్షిక బ్రహ్మోత్సవాలు**





**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలోని తొండవాడ సమీపంలోని పవిత్ర స్వర్ణముఖి నది ఒడ్డున వెలసి ఉన్న పురాతన రుద్రపాదాల ముక్కోటి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో ఆఖరి రోజు అయిన సోమవారం అశేష జనావాహిని మధ్య త్రిశూల స్నానం అర్చక స్వాములు వేద మంత్రాలతో నిర్వహించారు. అగస్త్యశ్వర ప్రధాన ఆయుధమైన త్రిశూలా నికి పంచ ద్రవ్యాలతో అభిషే కించి, నానావిధ పరిమళ పుష్పాలతో అలంకరించి స్వర్ణముఖి నది జలంలో పవిత్ర స్నాన మాచరింప జేసారు. త్రిశూర స్నానం సందర్భంగా అభిషేకం నిర్వహించారు.. భక్తజన హరోం హర నినాదాలతో రుద్రపాద ముక్కోటి దేవాలయం ప్రతిధ్వనించింది. మధ్యాహ్నం ఆలయ వంశపారం పర్య ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి తొండవాడ గ్రామస్తులు యువత సహకారంతో భక్తుల కు అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం చేపట్టారు. రాత్రి వేదమంత్రాల పఠనతో ముక్కోటి వార్షిక బ్రహ్మోత్సవాలకు ముగింపుగా ధ్వజ అవరోహణ కార్యక్రమం నిర్వహించారు. అర్చక స్వాములు సుబ్రమణ్య స్వామి ,సహాయక అర్చకులు హేమంత్ స్వామి, ప్రసాద్ స్వామి ఉత్సవాలు పరిసమాప్తి అయినట్లు ప్రకటించారు. రాత్రి 7 గంటల సమయంలో అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో శయనోత్సవం అత్యంత వైభవంగా వేదమంత్రాలు నిర్వహించారు. రుద్ర పాద ముక్కోటి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించటానికి సహాయ సహకారాలు అందించిన భక్తులకు, తొండవాడ గ్రామస్తులకు ,యువతకు ఆలయం తరపున అభినందనలు తెలుపుతున్నామని ఆలయ వంశపారం పర్య ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి చెప్పారు.

# ప్రశ్నిస్తే గొంతులు కోస్తారా... గిరిజన యువకుడు గోపాల్‌పై దాడి దారుణం

**– ఎంపీ మద్దిల గురుమూర్తి తీవ్ర ఆగ్రహం**



**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** సర్వేపల్లి నియోజక వర్గం వెంకటాచలం మండలం, ఎరుకల కులానికి చెందిన యువకుడు బడనపురి గోపాల్‌పై జరిగిన భౌతిక దాడి దారుణమని తిరుపతి పార్లమెంట్ సభ్యుడు మద్దిల గురుమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాలను పరిశీలించినట్లయితే, గోపాల్ ఇంటిలోకి చొరబడి కొంతమంది వ్యక్తులు దారుణంగా దాడి చేశారని, కత్తితో గొంతు కోయడానికి ప్రయత్నించి ఎడమ తొడపై, మెడపై తీవ్ర గాయాలు చేశారని ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ దాడి పూర్తిగా కుల వివక్షతో ప్రేరేపితమైందని, ఇటీవల ఇలాంటివి ఎక్కువగా జరుగుతున్నాయని ఎస్టీ కమిషన్ కు వివరించారు. ఎంపీ ఈ ఘటనను అత్యంత దుర్మార్గమైన, అమానుషమైన చర్యగా పేర్కొన్నారు. ఈ దాడి కేవలం ఒక వ్యక్తిపై కాకుండా, సమాజంలోని గిరిజన హక్కులపై దాడిగా భావిస్తున్నామని తెలిపారు. "ప్రశ్నిస్తే గొంతులు కోస్తారా" కుల వివక్షతో ప్రేరేపితమైన ఈ చర్యను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం" అని ఎంపీ గురుమూర్తి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇటువంటి ఘటనలు తరచూ జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోందని, ఇది సామాజిక సమానత్వానికి పెద్ద ముప్పుగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ ఎస్టీ కమిషన్‌ను, ఈ దాడి పై షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలపై అత్యాచారాల నివారణ చట్టం, 1989 ప్రకారం విచారించాలని తిరుపతి ఎంపీ విజ్ఞప్తి చేశారు. కమిషన్ వెంటనే సుమోటుగా విచారణ ప్రారంభించి, బాధితుడు గోపాల్, అతని కుటుంబ సభ్యులకు తగిన రక్షణ కల్పించడంతో పాటు తక్షణ పరిహారం చెల్లించాలని కోరారు. నిందితులను కఠినంగా శిక్షించాల్సిందిగా ఎంపీ డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు పారదర్శకంగా విచారణ జరపాలని కోరారు.

# వరకట్నం కింద కేసు నమోదు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ వడ్డీ ఇండ్లు గ్రామానికి చెందిన గగన్ కుమార్ తో తిరుపతి జీవకోన చెందిన యామినితో 2023వ సంవత్సరంలో వివాహమైంది. వీరికి ఆరు నెలలు పాటు సజావుగా సాగింది. అయితే గత కొంతకాలంగా గగన్ కుమార్ కు చెందిన వరలక్ష్మి దామోదరం సాయి మౌనిక వీరందరూ కలిసి కట్నం తీసుకురాలేదని వేధింపులకు గురి చేశారు. అయితే యామిని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్ చేసినట్లు ట్రైనింగ్ ఎస్సై రమేష్ నాయక్ ఏ ఎస్ ఐ గోవింద్ స్వామి తెలిపారు.

## వ్యక్తి అదృశ్యం కేసు నమోదు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలం కేఎం పురం గ్రామానికి చెందిన లోకనాథం అతని భార్య హర్షిని ఇద్దరు కలిసి కార్వేటినగరంలో ఉన్న ఇండియన్ బ్యాంకులో పని కోసం ఈ నెల 7వ తేదీన ఇద్దరూ బ్యాంకు వచ్చారు. అయితే తన భర్త లోకనాథం తన తల్లిని బ్యాంకు తీసుకుని వచ్చి చెప్పి వెళ్లిపోయాడు. అయితే సాయంత్రం వరకు రాకపోవడంతో అనుమానం వచ్చి అతనికి ఫోన్ చేయక ఎవరితో అక్రమ సంబంధం కలిసి వెళ్లిపోయినట్లు ఫిర్యాదుదారులు హర్షిని తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్ చేసినట్లు ట్రైనింగ్ ఎస్సై రమేష్ నాయక్ తెలిపారు.

# సౌత్ జోన్ లెవెల్ వాలీబాల్ టోర్నీ విజేత హైదరాబాద్ జట్టు
# రన్నరప్ గా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ జట్టు

**– హోరా హోరీగా సాగిన ఫైనల్ పోటీలు.**

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** మండలంలో ఏర్పాటు చేసిన సౌత్ జోన్ లెవెల్ వాలీబాల్ టోర్నమెంట్ విజేతగా హైదరాబాద్ నిలిచింది. రొంపిచెర్ల బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచి వాలీబాల్ జట్లు వచ్చాయి. హోరా హోరీగా జరిగిన ఫైనల్ పోరులో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ జట్టు పై హైదరాబాద్ జట్టు విజయకేతనం ఎగర వేసింది. ఫైనల్ పోరులో 25-20, 25-22 పాయింట్లతో హైదరాబాద్ జట్టు గెలుపొందింది. ఫైనల్ పోటీలు రసవత్తరంగా హోరా హోరీగా సాగాయి. మూడవ స్థానంలో పాండిచ్చేరి లోకేష్ జట్టు, నాల్గవ స్థానం లో కాకినాడ జట్టు నిలిచాయి. గెలుపొందిన విజేతలకు బహుమతులుగా మొదటి బహుమతి హైదరాబాద్ జట్టు కు రూ.50 వేలు, రెండవ బహుమతి ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీ జట్టుకు రూ.30 వేలు, మూడవ బహుమతి పాండిచ్చేరి లోకేష్ జట్టు కు రూ.20 వేలు, నాలుగవ బహుమతి కాకినాడ జట్టు కు రూ.10 వేలు నగదు తో పాటు షీల్డ్ లను ఇవ్వడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలకు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున క్రీడాకారులు, అభిమానులు, ప్రజలు పాల్గొని వీక్షించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారుల్లోని నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఈ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడా పోటీలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలు జరగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వై.షబ్బీర్, టి. రౌనక్, ఎస్. ఆజమ్, సల్మాన్, నవీద్, ఆజమ్, రవి కుమార్, షాహిద్, షాకీబ్, మహమ్మద్, అక్రమ్, నిసార్ తదితరులు పాల్గొన్నారు.




# డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండీ కార్యక్రమానికి విశేష స్పందన

**–సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి**



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని ఆ సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు.ఏపీ ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం ఉదయం డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి 76 మంది వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకువచ్చారు.వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు,గృహాలపై వెళ్ళే విద్యుత్ లైన్లు,పాఠశాల ప్రాంగణంలో వున్న విద్యుత్ లైన్ల మార్పు, కాలిపోయిన/చోరీకి గురైన ట్రాన్స్ ఫార్మర్లను మార్చడంలో జాప్యం, విద్యుత్ బిల్లులు,విద్యుత్ లైన్లు/స్తంభాల మార్పిడి,విద్యుత్ లైన్లకు దగ్గరగా చెట్ల కొమ్మలు వుండడం, ఇనుప విద్యుత్ స్తంభాల మార్పు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా వేళలు, విద్యుత్ స్తంభాలపై డిష్ వైర్లు వేలాడుతుండడం,విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తదితర సమస్యలు వీటిలో వున్నాయి.ఈ సమస్యలపై వారికి సిఎండి శివశంకర్ లోతేటి సమాధానమిస్తూ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సంస్థ పరిధిలోని 9 జిల్లాల్లో ప్రత్యేకాధికారులు ఆయా సమస్యలను పరిష్కారం అయ్యేంత వరకు స్వయంగా పర్యవేక్షిస్తారని తెలిపారు. దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలను ఈ కార్యక్రమం ద్వారా తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గత సోమవారం నిర్వహించిన డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా నమోదైన 87 సమస్యల్లో 62 సమస్యలను ఇప్పటికే పరిష్కరించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా కూడా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి,పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్ %ఎ% ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ హెచ్ఆర్ డి) కె. గురవయ్య, డైరెక్టర్/ ఫైనాన్స్ (ఎఫ్ఏసి) కె.రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణా దేవి, కె. ఆదిశేషయ్య,పి.సురేంద్ర నాయుడు, యం.మురళీ కుమార్,జనరల్ మేనేజర్లు సి.హెచ్.రామచంద్రరావు, జి. చక్రపాణి,డి.సురేంద్ర రావు, సి.ప్రసాద్, వై.వెంకటరాజు,పి.భాస్కర్ రెడ్డి,డి. జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## టేబుల్ టెన్నిస్‌లో ఛాంపియన్ షిప్ కైవసం



**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీలలో పద్మావతి జూనియర్ కళాశాల విద్యార్థినిలు జె.హర్షిత, కే స్పందన అత్యుత్తమ ప్రతిభతో ఓవరాల్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకూన్నారు. అక్టోబర్ 20 నుంచి 27 తేదీ వరకు విశాఖపట్నం గోపాలపట్నం బ్యాట్మింటన్ ఇండోర్ స్టేడియంలో టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ పోటీలు జరిగాయి. ఇందులో కళాశాలకు చెందిన ఆర్.మనస్విని జాతీయస్థాయికి ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భువనేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థినిలను, ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించడం వలన పోటీ తత్వం అలవడి భవిష్యత్తులో పోటీ పరీక్షలకు ఎంతో ఉపయుప్తంగా ఉంటుందని, మరింత నూతన ఉత్తేజంతో ముందుకు వెళ్లాలని, ఫిజికల్ డైరెక్టర్ సాయి సుమతిని ప్రోత్సహించారు.

## కాళిదాస వేడుకలో జాతీయ సంస్కృత విద్యార్థుల ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఉజ్జయినిలోని విక్రమ విశ్వవిద్యాలయం వేదికగా ఇటీవల నిర్వహించిన 67వ అఖిల భారతీయ కాళిదాస వేడుకలో జాతీయ సంస్కృత వర్సిటీ విద్యార్థులు ప్రతిభకనబరిచి బహుమతులు గెలుపొందారు. ఈ మెరకు సోమవారం ఎన్ఎస్ఈ్యరీ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి తన ఛాంబర్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఆయన మట్లాడుతూ విశ్వవిద్యాలయం వాగ్వర్ధిని పరిషత్తరపున విద్యార్థులు శ్రేయస్ రాజేశ్వర్ రాటీ, మనీషా సాహూ ఎంతో ప్రతిభ కనబరిచి బహుమతులు పొందడం వర్సిటీకి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో వాగ్వర్ధినీ పరిషత్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రదీప్ కుమార్ బాగ్, డాక్టర్ భరత్ భూషణ్ రథ్, అడిషనల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయన హెగ్డే, అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## నిజాయితీగా పనిచేసే ప్రజలకు సత్వర సేవలందించాలి

కార్వేటినగరం మేజర్‌న్యూస్: రెవెన్యూ సిబ్బంది నిజాయితీగా పనిచేసే సత్వరమే సకాలంలో



అవినీతికి తావు లేకుండా వారి సమస్యలను పరిష్కరించి అంద రికీ అందుబాటులో ఉండాలని తాసిల్దార్ నాగరాజు విఆర్వోలు, సర్వేయర్లకు సూచించారు కలెక్టర్ ద్వారా పిటిషనర్లు దరఖాస్తు చేసుకున్న వినతి పత్రాలను గడువుకు ముందే ఫీల్డ్ ఎంక్వయిరీ చేసి వాటిని రీఓపెన్ కాకుండా పిటిషనర్ల సమస్యలను పరిష్కరించాలని పిజిఆర్ఎస్ పిటిషన్ల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే అటువంటి వారికి మెమోలు జారీ చేస్తామని హెచ్చరించారు ప్రస్తుతమున్న పి జె ఆర్ ఎస్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించడం కోసం తనతోపాటు అందరూ కలిసి సచివాలయాలకు, గ్రామాలకు టీంగా వెళ్లి పిటిషనర్లు, ప్రతివాదులతో మాట్లాడి అక్కడికక్కడే సమస్యలు సత్వరమే పరిష్కరించి ప్రజలు కార్యాలయం చుట్టూ తిరగకుండా మనం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ లోకేష్ యాదవ్ సర్వేయర్ మార్కండే యులు ఆర్ ఐ నరసింహులు వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## శ్రీ శక్తి పీఠంలో శ్రీ వటుక భైరవ హెూమం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయల చెరువు కట్ట సమీపంలోని వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు సోమవారం శ్రీ కాలభైరవ నవరాత్రుల ఉత్సవాలు, కుర్తాళం సిద్దేశ్వరీ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీ కాలభైరవ స్వామి కి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం శత సహస్ర మాషచక్ర (లక్ష మినప గారెలతో) నిర్వహిస్తున్న హెూమలలో భాగముగా ఆరవ రోజు 11,116 మాషచక్ర ములతో సకల ఆపదలను, కష్టములను, న్యాయస్థాన వివాదములను తొలగించే లిశ్రీ వటుక భైరవ హెూమములి నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేయడము జరిగినది ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠం ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు భక్తులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

## సమష్టి కృషితో కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** సమిష్టి కృషితో కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చి దిద్దాలని జిల్లా



కలెక్టర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కల్లెక్టరేట్ లో ని సమావేశ మందిరంలో కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించే కార్యక్రమం అమలుకు సంబంధించి బ్యానర్ ను, పోస్టర్ లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.. బాలకృష్ణ నాయక్, జిల్లా కుష్టు ఎయిడ్స్, టిబి, అధికారి డా.. శైలజ, డిఐఓ శాంతకుమారి లతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ... ప్రజలకు కుష్టు వ్యాధి లక్షణాలు, అపోహల గురించి మరుమూల గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని, జిల్లాలో కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోనుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో ఈ నెల 17 వ తేదీ నుండి నవంబరు 30 వ తేదీ వరకు లెప్రసీ క్రాస్ డిటెక్షన్ క్యాంపెయిన్ (ఎల్.సి.డి.సి) ద్వారా 14 రోజుల పాటు వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి అందరినీ పరీక్షించి సర్వేలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారికి తక్షణమే సత్వర చికిత్స అందించాలని తెలిపారు. సమావేశంలో డి.ఎన్.యం.ఓ డాక్టర్ రాజా, పిజియోతెరపిస్ట్ వెంకటరమణ, ఆరోగ్య శాఖ సిబ్బంది ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానం పరిధిలో పలు సమస్యలపై చర్యలు తీసుకోవాలి

**– శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్‌కు జనసేన పార్టీ వినతి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి జనసేన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆర్చ్‌లకు పేరుకుపోతున్న రాజకీయ ఫ్లెక్సీలు, స్థానిక ప్రజలకు ఇబ్బంది కరంగా పార్కింగ్ రద్దీలు, రాజగోపురం ఉత్తర వైపు రోడ్డు వద్ద నెలకొన్న పారిశుధ్య సమస్యలపై వెంటనే స్పందించి శాశ్వత చర్యలు ప్రారంభించవలసిందిగా కోరారు. ఏపీ సీడ్స్ ఆర్చ్ నుండి అమరజ్యోతి కళ్యాణ మండపం వరకూ ఏర్పాటు చేసిన నంది స్థంభాలకు మైకులు ఏర్పాటు చేసి నిత్యం శివనామస్మరణ వినిపించేలా చేస్తే శ్రీకాళహస్తి ఆధ్యాత్మిక వాతావరణం మరింతగా పెంపొందుతుందని జనసేన పార్టీ అభిప్రాయపడింది. దేవస్థానం ప్రతిష్ఠ, స్వామి సేవ, భక్తుల సౌకర్యం అత్యంత ప్రధానమని, వీటన్నిటి దృష్ట్యా దేవస్థానం అధికారులతో సమన్వయం చేసి ఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకుంటారని జనసేన పార్టీ ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు కుమార్, జయ ప్రకాష్, చిరంజీవి, లీలదర్, ఢిల్లీ బాబు,జానీ బాషా పాల్గొన్నారు.






## మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీగోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాలలో సోమవారం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ బి సత్యనారాయణ, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రుఘురామిరెడ్డి, తోట చక్రపాణి, కే.విజయ రెడ్డి, వినయ్ కుమార్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## తాళపత్ర గ్రంథాలను లిఖించిన ఎస్వీయూ ఉద్యోగి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ లీగల్ సెల్ విభాగంలో ఏఓగా పనిచేస్తున్న వి.రాఘవేంద్ర రావు అమూల్య తాళపత్ర గ్రంథాలను స్వయంగా లిఖించి మేధావులను సైతం అబ్బురపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజంగా జ్యోతిష్యంలో నిపుణులైన వారు గతంలో ఎస్వీయూ ప్రాచ్య పరిశోధన సంస్థలో పనిచేసే వారని తెలిపారు. ఆ అభిమానం, ఆతృత, తాళపత్రాలలో రాయాలనే ఆసక్తితో ఎంతో శ్రద్ధతో స్వయంగా లిఖించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన లిఖించిన రెండు తాళపత్ర గ్రంథాలను వర్సిటీ ఓఆర్ఎ సంచాలకులు ప్రొఫెసర్ పీసీ వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఈ తాళపత్ర గ్రంథాలలో "గౌతమ సంహిత" అనే జైమిని మహర్షి రాసిన జ్యోతిష్యానికి వేలూరి సుబ్రమణ్య శాస్త్రి తెలుగులో రాసిన వ్యాఖ్యను తాళపత్ర రూపంలోకి తెచ్చారు. అలాగే శ్రీసింగరాచార్య రాసిన ""జాతకరాజీయము" గ్రంథానికి కొంపెల్ల నరసింహ శాస్త్రి



రాసిన తెలుగు వ్యాఖ్యానాన్ని ఆంగ్లంలోకి తర్జుమా చేసి తాళపత్ర గ్రంథంలో లిఖించారు. ఈ సందర్భంగా రాఘవేంద్రరావును అధ్యాపకులు, మేధావులు, సంస్థ సిబ్బంది అభినందించి ప్రశంసలతో ముంతెచ్చారు.

## ఘనంగా వినాయక స్వామి విగ్రహ ప్రతిష్ఠ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**పలమనేరు మేజర్‌న్యూస్:** పట్టణంలోని రంగాపురం క్రాస్ వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ వరసిద్ధి వినాయక ఆలయంలో స్వామివారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొని స్వామి వారిని వేడుకున్నారు. ఈ ప్రాంతంలో ఆలయ నిర్మాణం ఏర్పాటు కావడం చాలా సంతోషదాయకమని, ఆ వినాయకుని కృప ఈ ప్రాంత ప్రజలందరిపై ఉండాలని ఆయన కోరుకున్నారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఆయన్ను గౌరవ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమాల్లో బాలాజీ కోఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్ బి సి కుట్టి, సుబ్రహ్మణ్యం గౌడ్, రూపేష్, మదన్, కిరణ్, శ్రీధర్, జగదీష్, శీను, చిన్నీ, మంజునాథ్, వెంకటరమణ పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ స్వీట్స్ అండ్ బేకరీ సెంటర్ స్వీట్లలో పురుగులు!

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని శ్రీ బాలాజీ స్వీట్స్ అండ్ బేకరీ లో స్వీట్లలో పురుగులు ఉన్న అలాగే వినియోగదారులకు విక్రయిస్తున్న సంఘటన ఆలస్యంగావెలుగులోకి వచ్చింది. వివరాలులోకెళ్తే గతవారం మునుపు వినియోగదారుడు శ్రీ బాలాజీ స్వీట్స్ అండ్ బేకరీలో పాలకోవా కొనుగోలు చేశాడు. ఆ పాల్ కోవాలో తెల్లని పురుగులు ఉన్నాయని వినియోగదారులు మీడియా కు తెలియజేశారు.




పుంగనూరు లోని అన్ని బేకరీలలో అనేక కలర్‌లలో కేకులు దర్శనమిస్తున్న, బేకరీలో తయారుచేసిన స్వీట్స్ పాడైపోయిన వాటిని అలాగే అమ్ముతున్న సంబంధిత అధికారులు మాత్రం అటువైపు కూడా చూసిన పాపాన పోలేదని పట్టణ ప్రజలు వాపోతున్నారు.



## దోళగుట్ట గిరిజన వాడలో మౌలిక వసతులు, సమస్యలుపై అధికారుల ఆరా

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చెక్కునత్తం పంచాయతీ దోళగుట్ట గిరిజన వాడలో మౌలిక వసతులు, గ్రామంలోని సమస్యలను సచివాలయ అధికారులు స్థానిక పార్టీ నాయకులతో కలిసి సోమవారం పర్యటించారు. అనంతరం సమస్యల మీద గ్రామస్తులు, అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కారంనకు అధికారులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, పార్టీ అధ్యక్షులు బీరప్ప, రాము, బాలు, వినోద్, విఆర్ ఓ మహేష్,పంచాయతీ కార్యదర్శి మురళి, వెల్ఫేర్ అసిస్టెంట్ జోత్స్నా, అగ్రికల్చర్ అసిస్టెంట్ భరత్, ఎ ఎన్ ఎం మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



## 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు ప్రారంభమైన సమ్మేటీవ్ -1 పరీక్షలు

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో సమ్మేటీవ్-1 పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ఇప్పటికే అన్ని మండల ఎంఈఓలకు ప్రశ్నాపత్రాలు అందజేసినట్లు జిల్లా అధికారులు తెలిపారు. మంగళవారం నుంచి 15వ తేదీ వరకు ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులు సమ్మేటీవ్ -1 పరీక్షలు నిర్వహించనున్నారు. అలాగే ఆరవ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు సోమవారం నుంచి ప్రారంభమయ్యాని, ఈనెల 19వ తేదీ వరకు పరీక్షలు కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు.

## తహశీలార్‌ను సన్మానించిన టిడిపి నాయకులు



**గంగాధర నెల్లూరు, మేజర్‌న్యూస్:** నూతనంగా పాలసముద్రం తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన గురవప్ప ను మండల టిడిపి నాయకులు కేశవులు నాయుడు కోదండ నాయుడు మగి దాస్ లు సోమవారం నాడు తాసిల్దార్ ను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో రెవిన్యూ పరంగా సమస్యలు ఉన్నాయని వారు తాసిల్దారుకు తెలిపారు తాసిల్దార్ మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు పరిశ్రమలకు శంకుస్థాపన



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** మండలంలోని శిరసనం బేడు ,పాలచురు గ్రామ పంచాయతి రెవెన్యూలోని సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు 22 ఎకరాలలో పలు పరిశ్రమలకు వర్చ్యువల్ విధానంలో భూమి పూజ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల తహసిల్దార్ సి. హెచ్ హరిక్రిష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సూళ్ళురుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయ్ శ్రీ హాజరు అవుతారని తెలిపారు. ఈ మేరకు అయన సోమవారం నాడు శంకుస్థాపన కార్యక్రమానికి ఏర్పాటు చేస్తున్న ప్రదేసాన్ని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డి.ఈ రాంబాబుతో కలిసి పరశీలించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు .తహసిల్దార్ వెంట తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి క్రిష్ణయ్య నాయకులు మదన్ మోహన్ నాయుడు , మల్లు ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## వేలం ద్వారా 3.21లక్షలు ఆదాయం

**పుంగనూరు, మేజర్ న్యూస్:** ఎక్సైస్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీజ్ చేసిన వాహనాలను సోమవారం స్టేషన్ ఆవరణంలో ఏ ఈ ఎస్ కృష్ణ కిషోర్ రెడ్డి సమక్షంలో సిఐ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో 38 వాహనాల గాను 11వాహనాలను వేలం ద్వారా అమ్ముడు పోయాయని వాటి ద్వారా3,21,800 రూపాయలు ఆదాయం చేకూరిందని, ఈ ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాలో జమ చేస్తామని సీఐ తెలిపారు.

## ర్యాగింగ్ వ్యతిరేక గోడపత్రిక ఆవిష్కరణ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** శ్రీనివాస ఆడిటోరియం వేదికగా మంగళవారం ఉదయం 11 గంటలకు ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కో-ఆర్డినేటర్ పత్తిపాటి వివేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సోమవారం ఎస్వియూ స్టూడెంట్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అఫైర్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు ఆవిష్కరించారు. ఇందుకు సంబంధించిన గోడ పత్రికను తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా వీసీ నర్సింగరావు, రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, స్టూడెంట్ వెల్ఫేర్ అండ్ కల్చర్ అఫైర్స్ డైరెక్టర్ డీన్ మురళీధర్ పాల్గొంటారని తెలిపారు.

## ఘనంగా అటవీ అమరవీరుల దినోత్సవం



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** సోమవారం రాష్ట్ర అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీ వెంకటేశ్వర జూలాజికల్ పార్క్ వద్దగల జూ-ఇన్ నందు అటవీశాఖ ఆధ్వర్యంలో అటవీ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మొదటగా అటవీ శాఖ అధికారులు అమర వీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విధి నిర్వహణలో అమరులైన వారి సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అనంతరం అమరవీరుల కుటుంబాలను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, పిసిసిఎఫ్ చలపతిరావు,సిసిఎఫ్ సెల్వం, తిరుపతి,అన్నమయ్య జిల్లాల అటవీ శాఖ అధికారులు సాయిబాబా, జగన్నాథ్ సింగ్, బయో ట్రిమ్ స్టేట్ సెల్వి కల్చరిస్ట్ బబిత, ఫ్లయింగ్ స్క్వాడ్ డీఎఫ్ఓ రామ కొండారెడ్డి, ఎఫ్ఆర్ఓ లు సుదర్శన్ రెడ్డి, మాధవి, సుబ్బరాయులు, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మునిసిపల్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక వన మహోత్సవం

**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్:** సోమవారం స్థానిక తిరుమల బైపాస్ రోడ్డు లోని ప్రకాశం మునిసిపల్ పార్క్ నందు ఆ పార్కు చెందిన వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపినాథ్ ఆద్వర్యంలో కార్తిక వనబోజనమహోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ అర్కాట్ కృష్ణప్రసాద్ విచ్చేశారు. ఈ కార్యక్రమానికి 5 బస్సులలో సుమారు 500 మంది వాకర్స్ సభ్యులు హాజరైనారు. ముందుగా వెంకటగిరి సమీపంలో డక్కిలి నందు గిరీశ్వరస్వామి ఆలయంలో అభిషేకం ,పూజలు చేసుకొని అటుపుపిమ్మట పెంచలకోన నందలి పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకొని కార్తీక వనభోజన కార్యక్రమాన్ని ముగుంపు దశలో కమ్మసత్రం నందు సంస్కృతిక కార్యక్రమాలు, ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ అద్యక్షులు గోపీనాథ్, కార్యదర్శి చంద్రకాంత్, కోశాధికారి గురునాథం, సోనీ వెంకటేష్, కొత్తపల్లి మునిరత్నం, వెంకటముని, కోలా లక్ష్మీపతి, మధు,వెంకటరామ చెట్టి, శాంతి, రాజేశ్వరి, సుదర్శనం శెట్టి,బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఎంబీబీఎస్ ఫస్ట్ ఇయర్ (2024-25) ఫలితాలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** డా. ఎన్.టి.ఆర్. హెల్త్ యూనివర్సిటీ, విజయవాడ ప్రకటించిన ఫస్ట్ ఇయర్ ఎంబీబీఎస్ (2024-25 బ్యాచ్) ఫలితాలలో పి.ఇ.ఎస్. ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (పి.ఇ.ఎస్.ఐఎంఎస్ఆర్), కుప్పం విద్యార్థులు విశిష్టమైన ఫలితాలను సాధించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రైవేట్ మెడికల్ కాలేజీలలో అగ్రస్థానంలో నిలిచిన పి.ఇ.ఎస్.ఐఎంఎస్ఆర్, 150 మంది విద్యార్థుల్లో 143 మంది ఉత్తీర్ణత సాధించి, 95.33% పాస్ శాతం నమోదు చేసింది. ఇది విద్యార్థుల కృషి, అధ్యాపకుల అంకితభావం సంస్థ యొక్క ఉన్నత విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తుంది. ఈ ఫలితాల్లో 9 డిస్టింక్షన్లు, 82 ఫస్ట్ క్లాసులు, 52 సెకండ్ క్లాసులు ఉన్నాయి. డిస్టింక్షన్ సాధించిన విద్యార్థులు: ఆర్. లుబ్నా ఖానమ్ 81%, యు. తేజేష్ 81%, కొండమీది మృదుల 79%, షేక్ ఆయేషా 78%, మీసాల జయశ్రీ 77%, చిలుకల సాయినాథ్ రెడ్డి 77%, గుల్షన్ నాఫియా 76%, షేక్ అబ్బాస్ 76%, పీ. సహస్ర 76%, పి.ఇ.ఎస్. ఇన్స్టిట్యూషన్స్ సిఇఒ శ్రీ జవహర్ దొరైస్వామి , డీన్ ప్రిన్సిపల్ డా. హెచ్.ఆర్. కృష్ణరావు విద్యార్థులు, అధ్యాపకులను అభినందించారు. వారు విద్యా ప్రమాణాలు, కృషి,, నిబద్ధతతో పి.ఇ.ఎస్.ఐఎంఎస్ఆర్ ఎల్లప్పుడూ అగ్రగామిగా నిలుస్తుందని తెలిపారు.

## కళత్తూరు ముంపు బాధితులకు చీరలు పంపిణీ

**సత్యవేడు మేజర్‌న్యూస్:** సిఐటియు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిచ్చాటూరు ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో వరద ముంపు బాధితులకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు రాజేశ్వరి ఇంద్రాణి మాట్లాడుతూ సర్వసం కోల్పోయిన కళత్తూరు దళితులకు ఉడతా భక్తిగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్ కేవీబి పురం ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు అంగన్వాడీ యూనియన్ నాయకులు కళ్యాణి కృష్ణవేణి విజయలక్ష్మి సుభాషిని విజయ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మురుగేష్ యూత్ నాయకుడు రామ్ కి తదితరులు పాల్గొన్నారు.



## నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన "డొనేట్ కార్ట్"



**రేణిగుంట మేజర్‌న్యూస్:** వర్షాల కారణంగా మండలంలోని మామం డూరు ఎస్టీ కాలనీలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపధ్యంలో సోమవారం ఆషా సేవా సంస్థ అధ్యక్షుడు డి. జూలియన్ రాజు తన వంతు సహాయం చేయాలని సంకల్పించి "డొనేట్ కార్ట్" సంస్థ సౌజన్యంతో ఆషా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం గిరిజన కుటుంబాలకు బియ్యం, దుప్పట్లు, పది రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ అడవి ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులు వర్షాల వల్ల కూలి పనులు లేకుండా ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని అన్నారు. దాతల సహాయంతో తమ వంతు సహాయంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేశామని తెలిపారు. అనంతరం వన సంరక్షణ సమితి చైర్మన్ కుమార్ మాట్లాడుతూ గిరిజన కుటుంబాలకు సహాయం చేయడానికి వచ్చిన ఆషా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ, మాజీ ఎంపీటీసీ సుబ్బరాయలచారి, మాజీ వైస్ సర్పంచ్ హనీఫ్, ఆషా సంస్థ ముఖ్య సలహాదారులు అమ్ములు రాజు, సభ్యులు ధనజయ నాయుడు, శ్రీనివాసులు, బాలరాజు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో



డాక్టర్.దినేష్ కుమార్ నాయక్ ఆధ్వర్యం లో సోమవారం ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహణ జరిగినది. గర్భిణీ స్త్రీలకు నాడి,రక్త పోటు, హృదయ స్పందన, పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి అవగాహన కల్పిస్తూ ప్రతినెల గర్భవతులు రక్త పరీక్షలు వైద్యపరీక్షలు, చేసుకుని రక్తహీనత నివారణ కొరకు పోషకాహారం తీసుకోవాలని అన్నారు. తల్లి పాల ప్రాముఖ్యత గూర్చి,వ్యక్తిగత శుభ్రత పాటించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు నివారణ చర్యలు గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ వో అమ్మాణ్ణి, ఎం ఎల్ హెచ్ పి లు లు, ఏ ఎన్ ఎం లు, ఆశాలు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్‌ను ఢీకొన్న పరిశ్రమ బస్సు ఒకకి మృతి, మరొకరికి గాయాలు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేటలోని కేకే కళ్యాణ మండపం సమీపంలోని శ్రీకాళహస్తి జాతీయ రహదారిపై మోటార్ సైకిల్‌ను పరిశ్రమ బస్సు ఢీకొన్న ప్రమాదంలో పెళ్లకూరు మండలం అర్ధమాల గ్రామానికి చెందిన శివ మృతిచెందగా చిలమత్తూరు గ్రామానికి చెందిన శ్రావణి అనే మహిళలకు తీవ్రగాయాలైయ్యాయి. పెళ్లకూరు వైపు నుంచి నాయుడుపేటకు శివ, శ్రావణిలు మోటార్ సైకిల్‌పై వస్తున్న క్రమంలో కేకే కళ్యాణ మండపం వద్ద పరిశ్రమ బస్సు వేగంగా ఢీకొనింది. ఈ ప్రమాదంలో శివ, శ్రావణిలు తీవ్రంగా గాయపడగా వారిని స్థానికులు ప్రైవేటు వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో శివ చికిత్స పొందుతూ మృతిచెందగా శ్రావణి పరిసితి విషమంగా ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అశేష జనావాహిని మధ్య త్రిశూల స్నానం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలోని తొండవాడ సమీపంలోని పవిత్ర స్వర్ణముఖి నది ఒడ్డున వెలసి ఉన్న పురాతన రుద్రపాదాల ముక్కోటి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో ఆఖరి రోజు అయిన సోమవారం అశేష జనావాహిని మధ్య త్రిశూలస్నానం అర్చక స్వాములు వేద మంత్రాలతో నిర్వహించారు. అగస్త్యేశ్వర్ల ప్రధాన ఆయుధమైన త్రిశూలానికి పంచ ద్రవ్యాలతో అభిషేకించి, నానావిధ పరిమళ పుష్పాలతో అలంకరించి స్వర్ణముఖి నది జలంలో పవిత్ర స్నాన మాచరింపజేసారు. త్రిశూర స్నానం సందర్భంగా అభిషేకం నిర్వహించారు.. భక్తజన హరోం హర నినాదాలతో రుద్రపాద ముక్కోటి దేవాలయం ప్రతిధ్వనించింది. మధ్యాహ్నం ఆలయ వంశ పారం పర్య ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి తొండవాడ గ్రామస్తులు యువత సహకారంతో భక్తులకు అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం చేపట్టారు. రాత్రి వేదమంత్రాల పఠనతో ముక్కోటి వార్షిక బ్రహ్మోత్సవాలకు ముగింపుగా ధ్వజ అవరోహణ కార్యక్రమం నిర్వహించారు. అర్చక స్వాములు సుబ్రమణ్యస్వామి, సహాయక అర్చకులు హేమంత్ స్వామి, ప్రసాద్ స్వామి ఉత్సవాలు పరిసమాప్తి అయినట్లు ప్రకటించారు. రాత్రి 7 గంటల సమయంలో అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో శయనోత్సవం అత్యంత వైభవంగా వేదమంత్రాలు నిర్వహించారు. రుద్ర పాద ముక్కోటి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించటానికి సహాయ సహకారాలు అందించిన భక్తులకు, తొండవాడ గ్రామస్తులకు, యువతకు ఆలయం తరఫున అభినందనలు తెలుపుతున్నామని ఆలయ ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి చెప్పారు.





# గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు

**6 లక్షల విలువైన సొత్తు జప్తు... 32 కిలోల గంజాయి, వాహనం స్వాధీనం**
**సినీ ఫక్కిలో గంజా అక్రమ రవాణాలను ఛేదించిన పోలీసులు**
**గంజాయి అక్రమ రవాణా చేసిన ప్రమేయం ఉన్న వ్యక్తులపై షీట్ ఓపెన్ చేసి, చర్యలు తీసుకుంటాము : జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** సినీ ఫక్కిలో జరిగిన గంజా అక్రమ రవాణాలను చంద్రగిరి పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. వివరాలను తిరుపతి జిల్లా ఎస్పి సుబ్బ రాయుడు, సోమవారం మీడియా సమావేశంలో వెల్లడించారు ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీసులు గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటూ, దానిని పూర్తిగా అరికట్టే దిశగా నిరంతరంగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో చంద్రగిరి పోలీసులు మరో విజయవంతమైన ఆపరేషన్‌ను నిర్వహించారని తెలిపారు. గంజాయి అక్రమ రవాణాపై సమాచారం అందడంతో, చంద్రగిరి డిఎస్పీ ప్రసాద్, పాకాల సిఐ చంద్రగిరి ఏంఆర్ఓ, చంద్రగిరి సీఐ ఎం. సురేష్ కుమార్, ఆర్‌సి పురం ఎస్ఐ ఎం.భక్తవత్సలం, చంద్రగిరి ఎస్ఐ వై.అనిత బృందం ఆదివారం మధ్యాహ్నం తిరుపతి నాయుడుపేట జాతీయ రహదారి ( ఎన్ హెచ్-140) తువ్వ చేనుపల్లి గ్రామ సమీపంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టింది.ఒరిస్సా నుండి తమిళనాడు రాష్ట్రానికి చెందిన పొన్ను స్వామి సెల్వరాజ్ గంజాయి అక్రమ రవాణాను సినీ పక్కిలో తరలిస్తుండగా చంద్రగిరి పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు, ముద్దాయి తరలిస్తున్న కారులో సాదారణ తనికీ. చేయగా ఏ విదమైన గంగాయి కనబడలేదు అనుమానంతో పోలీస్ జాగిలం సహాయంతో తనికీ చేయగా జాగిల సదరు గంజాయి కారులో డాష్ బోర్డు, గేర్ బాక్స్, టైర్ స్టెప్ బాగంలోఉన్నట్టు కనిపెట్టినందున ఆయా సంబంధించిన ప్రదేశాలలో తనిఖీ చేయగా వాహనంలో దాచిన 27 ప్యాకెట్ల గంజాయి మొత్తం 32.730 కిలోలు కనుగొనబడ్డాయి. తదుపరి వాహనం నడుపుతున్న పొన్నుస్వామి సెల్వరాజ్ (43 ఏళ్లు),తండ్రి పొన్నుస్వామి, కలనివాసల్, శివగంగై జిల్లా, తమిళనాడు రాష్ట్రంను అరెస్ట్ చేశారు అన్నారు. వాహనంలో దొరికిన గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు, వాహనాన్ని స్వాధీనం చేసుకొని, మొత్తం సుమారు రూ.6 లక్షల విలువైన సొత్తును జప్తు చేశారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు హెచ్చరిస్తూ గంజాయి మత్తు పదార్థాల అక్రమ రవాణాలో ఎవరైనా పాల్గొన్నా కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవు. ఇటువంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయి.సమాజం నుండి ఈ వ్యసనాన్ని పూర్తిగా తొలగించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉంది.ప్రజలు కూడా పోలీసులకు సహకరించి, ఇటువంటి అక్రమ కార్యకలాపాలను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.మత్తు పదార్థాలపై కఠిన చర్యలు కొనసాగుతుంది అని జిల్లా ఎస్పి స్పష్టంచేశారు. జిల్లా ప్రజలు పాత్రికేయులు పోలీసు వారికి సహకరించాలి ఎక్కడైనా ఇలాంటి అక్రమ రవాణా చూసిన ట్టు సమాచారం అందిన వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ 112 కి సమాచారం అందించి సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతుందని తెపిపారు. అనంతరం జిల్లా ఎస్పీ ఈ కేసులో ప్రతిభ కనబరిచిన చంద్రగిరి డిఎస్పీ ప్రసాద్, సీఐలు ఎం.సురేష్ కుమార్ చంద్రగిరి, సుదర్శన్ పాకాల, ఎస్ఐలు ఎం.భక్తవత్సలం, వై.అనిత, తరుణ్, మంజుల పోలీసు బృందాన్ని అభినందించి రివార్డు ఇచ్చారు.



# రాష్ట్ర కార్పొరేషన్ల డైరెక్టర్లకు సన్మానం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా నియమితులైన తోట వాసుదేవ్, రాష్ట్ర మొదిలియార్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన ఎస్వీఎం శ్రీధర్‌లను శాప్ చైర్మన్ రవినాయుడు, తాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్‌లు శాలువలతో రవి నాయుడు కార్యాలయంలో సోమవారం ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో వారిద్ద రూ మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించి అభినందనలు తెలిపారు. సన్మానించిన వారిలో రంజిత్, హరికృష్ణ, సునీల్ ఉన్నారు.



# తిరుపతి గంగమ్మకు విరాళం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానంకు సుకన్య రాజశేఖర్ వారి కుమారుడు కుశాల్, హేత్విక్ ట్రేడర్స్ కుప్పం వారు సుమారు లక్ష ఐదు వందల రూపాయలతో 622 గ్రాముల వెండిని విరాళంగా అందించారు.కుప్పం శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ దేవస్థానం నందు అమ్మవారికి వెండితో సుమారు 27 కేజీలు,4అడుగుల వెడల్పుతో 9 తలల నాగ పడగలు చేయించాలని దైవ సంకల్పం అయినదని శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానం చైర్మన్ బిఎంకె రవిచంద్రబాబు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం పట్టనానికి చెందిన శ్రీమతి సుకన్య రాజశేఖర్ గారి కుమారుడు కుశాల్, హేత్విక్ ట్రేడర్స్ కుప్పం వారు సుమారు లక్షా ఐదు వందల రూపాయలతో 622 గ్రాముల కొత్త 999 వెండిని అమ్మవారికి సమర్పించారని తెలిపారు. వారికి వారి కుటుంబ సభ్యులకు తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని చైర్మన్ బిఎంకె రవిచంద్రబాబు, ట్రస్ట్ బోర్డు సభ్యులు కోరారు.



# భావితరాల భవిష్యత్తు కోసమే కోటి సంతకాలు

**మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**

**నాయుడుపేట,మేజర్ న్యూస్:** భావితరాల భవిష్యత్ కోసం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపడుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నాయుడుపేట మండలంలోని పూడేరు గ్రామంలో నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.తమ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణకు చేస్తున్న కుట్రలను కోటి సంతకాలు పూర్తి చేయడం ద్వారా అడ్డుకుంటామన్నారు. అనంతరం స్థానిక వైసీపీ నాయకులతో కలిసి పూడేరుగ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.



ఇంటింటికి వెళ్లి వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పేదవిద్యార్థులకు వైద్య విద్యను అందించడంతో పాటు, పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు వైయస్ జగన్ పాలనలో రూ.8 వేల కోట్లతో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టి రూ.3 వేల కోట్లు ఖర్చు చేశారని గుర్తు చేశారు. వైయస్ఆర్‌సీపీ హయాంలోనే ఏడు మెడికల్ కళాశాలల పూర్తి చేసి ఐదింట్లో తరగతులు ప్రారంభించారని, మిగిలిన కళాశాలలు నిర్మాణంలో ఉన్నాయన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక 10 మెడికల్ కళాశాలలను తన వాళ్లకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేస్తున్నామని చెప్పారు.

**మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలి:ఎంపీపీ ధనలక్ష్మి...** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేస్తున్న కూటమి ప్రభుత్వ కసరత్తులను అడ్డుకోవడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని మండలం ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవ రెడ్డి,నాయుడుపేట మండల వైసీపీ అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్, నియోజకవర్గ వైసీపీ మహిళ అధ్యక్షురాలు ఈదా రత్నశ్రీ, అరవ పిరమిడి సర్పంచ్ శంకరయ్య, ఓజిలి వైసీపీ సీనియర్ నాయకులుదేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, బాలసుబ్రమణ్యం, భూపయ్య పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## శివాలయం ఆలయంలో రుద్రాభిషేకం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం నగరం చెరువు వద్ద వెలసి శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి సన్నిధిలో సోమవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు రుద్రాభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ వద్ద భారతి రమేష్ రెడ్డి గోపిక శ్రీ సిమెంట్ బ్రిక్స్ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగినది. భక్తులు అధిక సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు, మాట్లాడుతూ ప్రతి సోమవారం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం మరియు, కె ఆర్ వాటర్ ఆధ్వర్యంలో ఉచితంగా త్రాగునీటి అందించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యక్షులు కృష్ణస్వామి రాజు, సెక్రటరీ రాజేంద్రరెడ్డి, కోశాధికారి ప్రసాద్ రాజు, కమిటీ సభ్యులు బాబు రెడ్డి, సుబ్బరాయలు యాదవ్, మునుస్వామి, పురుషోత్తం రాజు, బాబురాజు, ఆలయ పూజారులు రవిచంద్రన్, సుమన్, పీతాంబర్ రెడ్డి కుటుంబ సభ్యులు, భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమంతప్ప వెంకట సుబ్బమ్మ వారి పిల్లలు వశికమీనా, విశికమీనా, వీరిద్దరి పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు రాస్ వృద్ధాశ్రమం నందు అన్నదానం, పండ్లు ,స్వీట్, ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## సిపి బ్రౌన్ ఆదర్శప్రాయులు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బహుముఖ ప్రజ్ఞశాలి రాష్ట్రానికి వేమన పద్యాలు వెలికి తెచ్చిన ఆదర్శప్రాయులు, సిపి బ్రౌన్ సేవలు ఎనలేనివని మహిళా వర్సిటీ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య కొలకులూరి మధుజ్యోతి అన్నా రు. తెలుగు అధ్యయన శాఖ మహిళా వర్సిటీ ఆధ్వర్యంలో సోమవారం సిపి బ్రౌన్ 227వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు పరిశోధకులు విద్యార్థులు కలసి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధుజ్యోతి మాట్లాడుతూ సిపి. బ్రౌన్ బహు భాషా పాండిత్యం కల్గిన ఆంధ్ర భాషా ప్రియుడిగా, భాషా సేవకుడిగా తాళ పత్ర గ్రంథ పరిష్కర్తగా, సాహిత్య పోషకుడిగా ముద్రాపకుడిగా, అనువాదకుడిగా, ఆంగ్లాంధ్ర, ఆంధ్రాంగ్ల అనువాదకుడిగా, నిఘంటుకర్తగా, స్థానిక చరిత్రల పరిరక్షకుడుగా పలు పాత్రలు పోషించిన అద్వితీయ మూర్తిని ప్రశంసించారు. అలాంటి సి పి బ్రౌన్ ను మనమందరం స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతన ఉందని తెలిపారు.

## కళ్ళత్తూరు వరద బాధితుల ఎస్ఎఫ్ఐ చేయూత

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కెవివిపురం మండలంలోని రాయల చెరువుకు గండిపడి పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలు తీవ్రంగా నష్టపోవడంతో స్పందించిన ఎస్ఎఫ్ఐ బృందం చేయూత అందించింది. కళ్ళతూరు గ్రామంలో ఆకస్మికంగా సంభవించిన వరదల వల్ల నష్టపోయిన విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందించేందుకు సోమవారం ఎస్వీయూ పరిపాలన భవనంలో ఉద్యోగుల వద్ద నుంచి 14,050 రూపాయలు వసూలు చేశారు. వర్సిటీ ఎన్ఎస్ఎస్ బృందంను కళ్ళత్తూరు గ్రామానికి పంపి అక్కడ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని రిజిస్ట్రార్ భూపతి నాయుడుకి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. వరదల్లో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు సాయం అందించాలని ప్రజలను కోరారు. రిజిస్ట్రార్ భూపతి నాయుడు స్పందిస్తూ ఎస్ఎఫ్ఐ చేస్తున్న సహాయ కార్యక్రమాలను అభినందిస్తున్నానని, తన వంతు సాయంగా కొంత డబ్బు అందజేశారు. ఆ గ్రామానికి ఎన్ఎస్ఎస్ పంపి సేవా కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర విశ్వవిద్యాలయాల కన్వీనర్ అశోక్ కుమార్, అధ్యక్ష కార్యదర్శులు నరసన్న, వినోద్, యూనివర్సిటీ నాయకులు పవిత్ర, తిరుమలేష్, షేక్ షావలి, తిప్పేస్వామి, విజయ్, గీతాంజలి, దను, అనిత, అర్బీన్, శ్రీనివాసులు నాయక్ విద్యార్థులు పాల్గొన్నారు.



## వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం

### – శ్రీకాళహస్తి సత్యసాయి సేవా సమితి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శ్రీ సత్యసాయి సేవా సంస్థలు విద్యా విభాగం ఆంధ్ర ప్రదేశ్ సారథ్యంలో శ్రీకాళహస్తి పట్నంలోని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలో, జూనియర్ కళాశాలలో ఈనెల ఒకటో తేదీ నుంచి ఏడో తేదీ వరకు జరిగిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు శ్రీకాళహస్తి పట్టణం ముత్యాలమ్మ గుడి శ్రీ సత్యసాయి మందిరంలో బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి సాయి సేవా సమితి కన్వీనర్ పొందురంగయ్య , చెంగయ్య, నాగభూషణం ,, లలితమ్మ కమిటీ సభ్యులు భక్తులు, విద్యార్థిని విద్యార్థుల, తల్లిదండ్రులు వారి పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు. బహుమతి ప్రధాన అనంతరం స్వామివారికి అన్న ప్రసాదాలు వితరణ చేశారు. ఈనెల 19 వతేదీ మహిళా దినోత్సవం 23 వతేదీ శ్రీ సత్యసాయి 100 వ జన్మదినం దినోత్సవం సందర్భంగా ముత్యాలమ్మ గుడిలో శ్రీ సత్య సాయి బాబా మందిరంలో వైభవంగా నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా కన్వీనర్ పొందురంగయ్య మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో స్వామివారి శత వార్షిక జన్మదినం వేడుకల్లో భాగంగా మానవతా విలువలతో కూడిన శ్రీ సత్యసాయి విద్యా విధానం యొక్క విశిష్టతను తెలియజేస్తూ గత సంవత్సరం నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఆంధ్ర రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సంవత్సరం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శత వార్షిక జన్మదినోత్సవం సందర్భంగా మరింత ఎక్కువమంది స్వామి సందేశమును వ్యాపింపజేయ లనే సదుద్దేశంతో ఈ వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, చాలామంది విద్యార్థులు పాల్గొని వారి సందేశంతో ఇంకో పది మందికి తెలుస్తుందని, ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం ముఖ్య ఉద్దేశము అని అన్నారు.

## పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయొద్దు

### – మెడికల్ కళాశాలలు ప్రైవేట్ పరం చేయరాదు

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేయరాదని వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి కోటా వెంకటరమణ అన్నారు. సోమవారం మండలంలోని బొమ్మయ్య గారి పల్లె గ్రామపంచాయతీ రామచంద్రపురం కాలనీలో



కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయడానికి చూస్తుందన్నారు. వైద్య కళాశాలలను ప్రయివేటీకరించడం అంటే పేదలకు విద్య, వైద్యం దూరం చేయడమేనని అన్నారు. ప్రైవేట్ పరం చేయడాన్ని ఆపకపోతే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలకు పెండింగ్ బిల్లులను మంజూరు చేసి పూర్తి చేయాలన్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్య అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మైనార్టీ విభాగ కార్యదర్శి సైపుల్లా ఖాన్, వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ గ్రీవెన్స్ అధ్యక్షులు సూరేషా, వైఎస్ఆర్సీపీ నాయకులు రవికుమార్, ఇజాజ్, రఫీ, నరసింహులు, నరేష్, కిషోర్, మస్తాన్, ఇషాకాలి, రియాజ్, ఫరీద్, ఖాజావలి, చోట్లు, ముబారక్, వి. రవి, డి. రవి, బాబు, మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ సమావేశంలో ఆ పార్టీ శ్రీకాళహస్తి నేతలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** జిల్లా కాంగ్రెస్ సమావేశం జరిగింది, ఈ సమావేశంలో శ్రీకాళహస్తి కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. తిరుపతి జిల్లా డిసిసి అధ్యక్షులు బాల గురవం బాబు అధ్యక్షతన, జిల్లా కార్యదర్శి ఇళయరాజా ఆధ్వర్యంలో నాగలాపురంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశానకు హాజరైన పిసిసి నాయకులు జిల్లా నాయకులు నియోజకవర్గం నాయకులు మండలం నాయకులు. డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా నేడు జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించామని ఓట్ చోర్ గద్దిచోడ్ ప్రజాభిప్రాయ సంతకాల సేకరణలో భాగంగా అత్యధికంగా సంతకాల సేకరణ చేపట్టిన వారిని అభినందిస్తూ వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకటనర సింహులు, శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి,



చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త బరాల లోకేష్ రెడ్డి, సూళ్ళూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త వెంకటాచలపతి, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త భాస్కర్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఫయాజ్, జిల్లా ఓ బి సి అధ్యక్షులు బాలరాజు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జ్యోతీశ్వర్ నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీతారాం, జిల్లా అధికార ప్రతినిధి శ్రీను గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు దేవదానం, మణి, తిరుమలై, షణ్ముగం, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, తడ మండల అధ్యక్షులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలి

### – ఆర్డిఓ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని నేడు సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా ఆర్డీవో కార్యాలయం వద్ద ఈరోజు ఉదయం 10:30 గంటల నుండి 12 గంటల వరకు లబ్ధిదారులతో సిపిఎం తిరుపతి నగర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆర్డిఓ రామ్మోహన్ ధర్నా చేస్తున్న వారి దగ్గరకు వచ్చి లబ్ధిదారులందరికీ ఇళ్ల స్థలాల కేటాయిస్తామని హామీ ఇచ్చి వినతిపత్రం స్వీకరించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం నగర కార్యదర్శి కే వేణుగోపాల్, సిపిఎం నేతలు పి సాయి లక్ష్మి, ఎన్ మాధవ్, పి బుజ్జి, ఎం నరేంద్ర, ఎం జయంతి, ఎం రాజు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఏళ్ల తరబడి నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని ఇల్లు కట్టిస్తామని రకరకాల మాయమాటలు చెప్పి నమ్మించి ప్రతి సందర్భంలోనూ మోసం చేస్తున్నారని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి జగనన్న కాలనీలు ఏర్పాటు చేస్తామని కొంతమందికి పట్టాలి ఇచ్చి నోరు మూయించారు .తప్ప ఏ ఒక్కరికి ఇల్లు వచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. ఏడిచే బిడ్డకు ఎలక్కాయ ఇచ్చినట్టు పట్టాల చేతిలో పెట్టి ఐదు సంవత్సరాలు పేదలను నోరు తెరవనీయకుండా చేశారు.





## కోటి సంతకాల ప్రజా ఉద్యమం కరపత్రల ఆవిష్కరణ

**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** వైకాపా అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన 17 మెడికల్ కాలేజీలను చంద్రబాబు నాయుడు ప్రైవేటీకరణ చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తూ పట్టణంలోని నేదురుమల్లి నివాసంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మున్సిపల్ కౌన్సిలర్లు వైయస్సార్ సిపి ప్రజా ఉద్యమం కరపత్రలను ఆవిష్కరించారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడానికి వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన వెంకటగిరిలో భారీ ర్యాలీ నిర్వహిస్తామని పార్టీ నాయకులు తెలిపారు. పార్టీ కుటుంబ సభ్యులు, విద్యార్థులు, యువత, ప్రజా సంఘాల నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉమా తంగమేశ్వర స్వామి ఆలయంలో శివ కేశవ చందనాలంకరణ



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ స్వామి వారి పుష్కరిణి వద్ద వెలసిన భూమాతంగమేశ్వరాలయంలో తెలుగు కార్తీక మాస 3 వ వారం సందర్భంగా ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సాయంత్రం ఆలయం వద్ద శ్రీ శివకేశవ చందన అలంకరణ స్వామివారిని అలంకరించారు భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి దర్శించుకున్నారు. భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదలకు విద్య, వైద్యం దూరం చేయడమే లక్ష్యమా

**– వైద్య కళాశాలలను ప్రయివేటీకరించొద్దు**

**– మండల కేంద్రంలో కోటి సంతకాల సేకరణ ప్రారంభం**

**యర్రావారి పాలెం, మేజర్ న్యూస్:** వైద్య కళాశాలలను ప్రయివేటీకరించడం అంటే పేదలకు విద్య, వైద్యం దూరం చేయడమే నని చిన్నగొట్టిగల్లు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహాల మోహన అన్నారు. సోమవారం చిన్నగొట్టిగల్లు మండల కేంద్రంలో కోటి సంతకాల సేకరణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంగా సాగుతోందన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంత కాల సేకరణకు శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ గురించి ప్రజలలో చైతన్యం తెచ్చే విధంగా తీసుకువెళ్లాలన్నారు. ఇప్పటికే మండలంలోని అన్ని పంచాయతీల్లో సంతకాల సేకరణ కార్యక్రమం నాయకులు, కార్యకర్తలు చక్కగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, మండల వైఎస్ఆర్సీపీ మైనారిటీ విభాగం అధ్యక్షుడు బావాజీ, డివిజన్ నాయకులు అక్బర్, షాజహాన్, సాకిరి భూపాల్, శివశంకర్, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, డివిజన్ లోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వైఎస్ఆర్సీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి మద్దతుగా సంతకాలు చేశారని అన్నారు.



## తేజశ్రీని అభినందించిన టిడిపి నాయకులు



**కుప్పం, మేజర్‌న్యూస్ :** కుప్పం టౌన్ జయప్రకాష్ రోడ్డులో నివాసముండే శ్యామల, కృష్ణమరాజు దంపతుల కుమార్తె కుమారి తేజశ్రీ జిల్లాస్థాయి యోగా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా హర్షాతిరేకాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కుప్పం మునిసిపల్ చైర్మన్ సెల్వరాజు, మునిసిపల్ టిడిపి అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, కడ అడ్వైజరీ కమిటీ సభ్యుడు రాజ్‌కుమార్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, వన్యకుల కార్పొరేషన్ డైరెక్టర్ వేణు, బెస్త కుల కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమగల్, కౌన్సిలర్ వేలు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాగభూషణం, స్థానిక పార్టీ అధ్యక్షుడు లోకేష్, బూత్ కన్వీనర్ మణి, ప్రకాష్, నాయకులు కిరణ్‌కుమార్, ఆర్ముగం తదితరులు చిన్నారి తేజశ్రీ నివాసానికి చేరుకుని ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం నుంచి చిన్న వయసులోనే ఇంత గొప్ప ప్రతిభ కనబరచడం గర్వకారణమని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. చిన్నారికి ప్రోత్సాహకంగా ఆర్థిక సాయం అందజేసి, ఆమె ప్రతిభను ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఎపిఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్. మునిరత్నం, పి.కే.యం. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్‌బాబు దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు ఈ సందర్భంగా తేజశ్రీ సాధనపై హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసిపి కోటి సంతకాలు సేకరణ

**– మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రవేటికరణకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి శ్రీకాళహస్తి పట్టణం 9 వ వార్డు,15 వ వార్డు 16 వ వార్డ్, 17 వవార్డులలో కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైస్సార్సీపీ పార్టీ అధికారం ఉన్నపుడు ప్రజలకు ఇంటి వద్దకే సేవలు అందించడనికి వాలంటీర్స్ వ్యవస్థ ను ఏర్పాటు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలు సచివాలయం చుట్టూ తిరిగి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చింది అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం విద్య వైద్యాన్ని వ్యాపారం చేస్తు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటికరణ చేస్తూ పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారు అని అన్నారు. పిపిపి విధానాన్ని రద్దు చేసేందుకే కోటిసంతకాలు సేకరణ చేస్తున్నాము అని, కేంద్రం ప్రభుత్వం, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయకూడదని చెప్పిందని అన్నారు. పిపిపి విధానాన్ని రద్దు చేసేంతవరకు, పార్టీలకు అతీతంగా కోటి



సంతకాలు సేకరణ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలి పిలుపునిచ్చారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేయకూడదని ఈనెల 12 వ తేది శ్రీకాళహస్తి లో ర్యాలీ చేయడం జరుగుతుంది అని ఈ ర్యాలీకి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష, గోర, పటాన్ ఫరీద్, వెంకటేశ్వర్లు, ఫజల్, ఎత్తి రాజులు, గఫూర్, సాగిరభి, షర్మిల ఠాగూర్, మాధవి, అస్లాం, బాబు, సతీష్,నాగరాజు, ఉత్తరాజి శరవణ కుమార్, రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రెటరీ బుల్లెట్ జయశ్యామ్ రాయల్, శ్రీవారి సురేష్, కంట ఉదయ్ కుమార్, తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిలి సుబ్రహ్మణ్యం, రవి, కోళ్లూరు హరినాయుడు, మున్నా రాయల్, పసల కృష్ణయ్య, పులి రామచంద్ర, జూమ్లేషా, జిలాని, బాలిశెట్టి శేఖర్, డాక్టర్ శంకర్, శివకుమార్ యాదవ్, మహబూబ్ బాషా, ఆరిఫ్, సాదిక్, నారాయణ, అంకయ్య, దేవిక, రాజా, జీవీకే రెడ్డి, బాలా గౌడ్, యుగంధర్, జొన్నలగడ్డ రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఊపందుకున్న కోటి సంతకాల కార్యక్రమం



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** ప్రభుత్వ కళాశాలల ప్రైవేటీకరణ కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను అడ్డుకొని, ప్రజలకు మంచి చేయడానికి వైసీపీఅధినేత జగన్ మెహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన కోటి సంతకాల ఉద్యమం కార్యక్రమానికి ఒక ఊపు అందుకొని అడుగడుగున విశేషమైన స్పందన లభిస్తుందని మండల యువజన విభాగ అధ్యక్షులు సాగి జితేంద్ర నాయుడు అన్నారు. సూళ్లురుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి కిలివేటి సంజీవయ్య, ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ చైర్మన్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని చింతపూడి పంచాయతీలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం, విద్యను అందించాలని సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన పాలనలో 17 మెడికల్ కాలేజీలను తీసుకువస్తే, కూటమి ప్రభుత్వం వాటిని ప్రజలకు దూరం చేసి దుర్మార్గానికి పూనుకుందని ధ్వజమెత్తారు. లక్షల విలువ చేసే ప్రభుత్వ భూములను పిపిపి విధానంలో తన తాబేదారులకు కట్టుబెట్టేందుకు సీఎం చంద్రబాబు బరితెగించారని దుయ్యబట్టారు. పిపిపి విధానం వల్ల ప్రజలకు వనగూరే ప్రయోజనం ఏమీ లేదన్నారు. విలువైన ప్రభుత్వ ఆస్తులను కాపాడుకునే బాధ్యత ప్రజలపై ఉందని, కుట్రలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పంచాయతీ ప్రజలను కోరారు. నాలుగు పర్యాయలుగా సీఎం గా ఉంటూ రాష్ట్రానికి ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ కూడా తేలేని చంద్రబాబు నాయుడు జగనన్న పాలనలో తీసుకువచ్చిన 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసేందుకు హక్కు ఎవరిచ్చారు అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలన్న మహా నాయకుల కలలను, వారి ఆశయాలను గత వైసిపి ప్రభుత్వం సహకారం చేసేందుకు పూనుకుందన్నారు. అయితే కూటమి నేతలు ఎన్నికల ముందు మాయ మాటలు, అబద్ధాలు , మోసాలతో గద్దనెక్కి రాష్ట్ర ప్రజలను నట్టేట ముచ్చేందుకు నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు కన్నలి బాలాజీ,మాజీ వాలంటీర్లు ప్రకాష్, సురేష్, మునిరాజ, సుప్రియ, నాగమణి, రాంబాబు, దినేష్, వెంకయ్య, మాతయ్య, వెంకటేష్, చంద్రయ్య, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా కుప్పం వాసులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా కుప్పానికి చెందిన





ఇద్దరిని ప్రభుత్వం నియమించింది. కుప్పం మండలం అడవి ములకలపల్లి చెక్కునత్తంకి చెందిన రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి మణి, జిల్లా ఐ టీడీపీ అధ్యక్షులు వినోద్ కుమార్ మూర్తి ఇద్దరిని నియమించింది. వీరు ఇద్దరు మొదటి నుంచి పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్న యువకులు. వీరి సేవలను గుర్తించి టీడీపీ అధిష్ఠానం వీరిని రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా నియమించింది. మణి, వినోద్ కుమార్ మూర్తిలు మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసినందుకు అధిష్టానం తగిన గుర్తించి ఇచ్చి రాష్ట్రస్థాయిలో డైరెక్టర్లుగా నియమించిందన్నారు. ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించి పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తామని చెప్పారు. కుప్పంలో పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. తమ నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌కు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## టీటీడీలో ఆధ్యాత్మిక ద్రోహానికి పాల్పడిన వైసిపి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానంలో రసాయనాలతో తయారు చేసిన



నెయ్యిని తిరుమల లడ్డూ ప్రసాదంలో వాడటం మహాపచారం అని, ఇటువంటి ఆధ్యాత్మిక ద్రోహానికి పాల్పడటం ద్వారా వైసిపి నాయకులు విశ్వవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది ఏడుకొండల స్వామి భక్తులు మనోభావాలను గాయపరిచారని శ్రీకాళహస్తి తెలుగుదేశం నేత డాక్టర్ ఉమేష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి బాబాయ్ సుబ్బారెడ్డి టీటీడీ చైర్మన్‌గా ఉన్న సమయంలో లడ్డూ తయారీకి బోలే బాబా డెయిరీ నుంచి సరఫరా అయిన నెయ్యి రసాయనాలతో తయారు చేసినదే అని సిట్ దర్యాప్తు బృందం తేల్చిందని, భక్తులు పరమ పవిత్రంగా భావించే తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిపి జగన్ మహా పాపానికి ఒడిగట్టాడని ఆరోపించారు. వైసీపీ హయాంలో జరిగిన కల్తీ వ్యవహారంపై క్రైమ్ నం. 470/2024 ఎఫ్ఐఆర్ ఆధారంగా సీబీఐ ఆధ్వర్యంలో సుప్రీం కోర్టు సిట్ విచారణ చేయించడం తెలిసిందే అని తెలిపారు. ఈ సిట్ అరెస్ట్ చేసిన ఏ-16 సుగంధ్ ఆయిల్స్ అండ్ కెమికల్స్ సంస్థ యజమాని అజయ్ కుమార్ సుగంధ్ రిమాండ్ రిపోర్టులో సంచలన వాస్తవాలు బయటపడ్డాయని,అందులో జగన్ బాబాయ్ సుబ్బారెడ్డి చేసిన ద్రోహం బయటపడిందని తెలిపారు. కేజీ కల్తీ నెయ్యికి 25 రూపాయల చొప్పున వసూలు చేసి, మొత్తం 68 లక్షల కేజీలకి రూ.17 కోట్ల రూపాయలు కమిషన్ రూపంలో జగన్ మరియు అతని బాబాయ్ సుబ్బారెడ్డి దోచుకున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం,అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ చైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు మురళి నాయుడు,కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కాలనీలకు విద్యుత్ సౌకర్యం కల్పించండి

**సత్యవేడు మేజర్ న్యూస్:** ఎస్సీ ఎస్టీ కాలనీలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని సిపిఎం పార్టీ



ఆధ్వర్యంలో నాగలాపురంలోని విద్యుత్ శాఖ ఏడిఈ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్ సత్యవేడు ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్‌లు మాట్లాడుతూ సత్య వేడులోని పేరడం గిరిజన కాలనీలోని నివాసం ఉన్న 40 కుటుంబాల యానాదులు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని గత నాలుగు సంవత్సరాలుగా నివాసం ఉంటున్నా కూడా ఇంతవరకు విద్యుత్ సౌకర్యం కల్పించలేదని విమర్శించారు.రాత్రుల్లో పాములు పెడతా దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతుంటే త్రాగడానికి నీరు లేకుండా అగచాట్లు పడుతుంటే అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు మండల కేంద్రమైన నాగలాపురంలో దళితులు గత 13 సంవత్సరాలుగా పోరాటం చేసి విద్యుత్ సబ్ స్టేషన్ పక్కన గల ప్రభుత్వ భూములు వందమంది ఇల్లు కట్టుకొని నివాసం ఉంటే ఇంతవరకు విద్యుత్ సౌకర్యం సాగునీటి సౌకర్యం కల్పించలేదని విమర్శించారు తక్షణమే అధికారులు జోక్యం చేసుకొని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కింద పేరడం గిరిజన కాలనీకి నాగలాపురం సుందరయ్య కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు అనంతరం వినతి పత్రాన్ని విద్యుత్ శాఖ అధికారులకు అందించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకుల కృష్ణయ్య మురళి పేరడం గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో సిబ్బంది లేక ప్రజలకు సేవలు అందక విలవిల

### సత్యవేడు టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ కార్యాలయ దుస్థితి ఇది

**సత్యవేడు మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడులో ప్రభుత్వ రంగ సంస్థ బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ సేవలు అధ్వానంగా మారినట్టు వినియోగదారులు పలువురు ఆరోపిస్తున్నారు. ఒకప్పుడు ఇక్కడ బిఎస్ఎన్ఎల్ కార్యాలయం నిత్యం వినియోగదారులతో కళకళలాడుతూ నెట్వర్క్ సేవల్లో అగ్రగామిగా ఉన్న విషయాన్ని ఎవరు మర్చిపోలేరు.అయితే గత ఆరేడేండ్లుగా సత్యవేడులో బిఎస్ఎన్ఎల్ కార్యాలయ నెట్వర్క్ సేవలు తీసికట్టుగా మారిందనుటలో అతిశయోక్తి కాదు.ప్రస్తుతం ఎక్కడ బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో తగిన సిబ్బంది లేకపోవడంతో వినియోగదారులకు బిఎస్ఎన్ఎల్ సేవలు అందని పరిస్థితి ఏర్పడింది. పైగా దీని పరిధిలో 17 సెల్ టవర్స్ పనిచేస్తున్నాయి. ఇందులో భాగంగానే సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు, విజయపురం, వరదయ్యపాలెం,సంతవేలూరు,శ్రీసిటీ తదితర ప్రాంతాల్లోనే టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ సిగ్నల్స్,నెట్వర్క్ సేవలను ఇక్కడి నుంచి పర్యవేక్షించాల్సి ఉంది. సిగ్నల్స్ సామర్థ్యాన్ని అనుసరించి 2జి, 3జి, 4జి సేవలను అందిస్తున్నట్టు బిఎస్ఎన్ఎల్ అధికారులు చెబుతున్న ఆచరణలో 4జి నెట్వర్క్ సేవలు అంతంతమాత్రంగానే ఉన్నట్టు పేర్కొంటున్నారు. దీంతో పాటు ఇక్కడ 6 మంది జేఈలు





పనిచేయాల్సి ఉండగా పోస్టులు భర్తీ కాకపోవడంతో ఒక్కరు కూడా లేదు.అలాగే 20 మంది టీటీలు చేయాల్సి ఉండగా ఈ పోస్టులు కూడా భర్తీ కాకపోవడంతో సిబ్బంది లేని పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం సత్యవేడు బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఎస్డిఓగా హరికృష్ణ, జేటిఓగా గౌస్ మొహిద్దీన్ మాత్రమే పని చేస్తున్నారు. ఇక టెలికాం ఇన్చార్జి డిఈగా శ్రీకాళహస్తి బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో పనిచేస్తున్న చంద్రశేఖర్ బాధ్యతలు చూస్తున్నారు.ఇన్చార్జి డిఈ చంద్రశేఖర్ నెలకొక రోజు రావడం గగనంమవడంతో ఇక్కడ బిఎస్ఎన్ఎల్ సేవలను గాలికి వదిలేసినట్టు విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా దీనిపై బిఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులు స్పందించి తగినంత సిబ్బందిని నియమించి బిఎస్ఎన్ఎల్ సేవలు సక్రమంగా అందేలా చూడాలని వినియోగదారులు కోరుతున్నారు.

## మీడియా ప్రతినిధుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం

### చిత్తూరు జిల్లా డిస్టిక్ ఆఫీసర్ అసోసియేషన్ డిఆర్ఓ కే మోహన్ కుమార్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ వ్యక్తిగత విషయాలను



మీడియా ప్రతినిధులు వ్యవహరిస్తున్న వ్యవహారాన్ని పూర్తిగా ఖండిస్తున్నాం డిస్టిక్ ఆఫీసర్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు డిఆర్ఓ మోహన్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లో డిఆర్ఓ ఛాంబర్ నందు జిల్లా అధికారులతో అసోసియేషన్ 11 మంది అధికారులతో అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ మంచి పరిపాలన కలిగిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అని అటువంటి వ్యక్తికి గత రెండు రోజులుగా వివిధ మాధ్యమాలలో తప్పుడు కథనాలు ప్రచురించుచున్నారని వాటినన్నిటిని ముక్తకంఠంతో ఖండించుచున్నా మని, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గత 15 నెలల కాలం నుంచి ఇప్పటి వరకు మచ్చలేని కలెక్టర్‌గా ఉన్నాడని తెలిపారు. నిత్యం ప్రజల సమస్యల పరిష్కరించడంలో జిల్లా కలెక్టర్ ముందు వరుసలో ఉన్నాడని తెలిపారు. ఈరోజు చిత్తూరు జిల్లా ఆఫీసర్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బృందానికి అధ్యక్షులుగా డిఆర్ఓ మోహన్ కుమార్ సెక్రటరీగా ఎం.వెంకటరమణ సర్వ శిక్ష అభియాన్, అదనపు పీడీ కోశాధికారిగా ఎస్ లక్ష్మిఆర్గనైజేషన్ సెక్రటరీగా సిపిఓ శ్రీనివాసులు పాల్గొన్నారు. జిల్లాలో వివిధ శాఖల సమస్యలు గానీ, శాఖల అధికారులకు గానీ ఏర్పడే సమస్యలను ఈ అసోసియేషన్ బృందం ద్వారా చర్చించి సరైన పరిష్కారాలతో సమస్యలు రాకుండా చేస్తుందని జిల్లా రెవెన్యూ అధికారి తెలిపారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు అసోసియేషన్ బృందం స్థానిక కలెక్టరేట్లో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ ఉద్యోగస్తులకు అండగా ఉంటానని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని జిల్లా అసోసియేషన్ బృందానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్. నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను స్వయంగా విని, అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలపై ఎస్పీ ప్రత్యక్షంగా విచారణ జరిపి, సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతూ చట్టపరమైన పరిష్కారం తక్షణం అందించాలనీ, ఫిర్యాదుల పరిష్కారంలో ఏ ఆలస్యం చేయరాదని స్పష్టంగా ఆదేశించారు. నడవలేని స్థితిలో వచ్చిన వారు, దివ్యాంగులు వ్యక్తిగతంగా హాజరు కావడం కష్టమైన



సందర్భాల్లో ఎస్పీ స్వయంగా వారి వద్దకు వెళ్లి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రతి అంశాన్ని సమగ్రంగా పరిశీలించి, సంబంధిత పోలీసు అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీసు అధికారి ప్రజల సమస్యలను గౌరవంగా విని, బాధ్యతతో పరిష్కరించాలి. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఫిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి ఆలస్యం జరగకూడదు, అని అన్నారు. అలాగే జిల్లా కార్యాలయానికి రాలేని ప్రజలు తమ స్థానిక పోలీస్ స్టేషన్, సర్కిల్ లేదా సబ్‌డివిజన్ కార్యాలయాల ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చని, ఆ ఫిర్యాదులు కూడా మీకోసం %-% ప్రజా సమస్యల పరిష్కార వేదిక”లో భాగంగా పరిగణించి సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎస్పీ సంబంధిత అధికారులకు చట్టపరమైన చర్యలు తీసుకున్న వెంటనే వివరాలతో కూడిన నివేదికలను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలి” అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 70 ఫిర్యాదులు స్వీకరించబడగా, వాటిని సంబంధిత అధికారులకు అప్పగించి, సకాలంలో పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు (శాంతి భద్రతలు) రవిమనోహర చారి, ఐ.రామకృష్ణ (తిరుమల), సీఐలు ఇతర పోలీసులు పాల్గొన్నారు.

## మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పెరుమాళ్ మధు



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్‌గా తిరుపతికి చెందిన పెరుమాళ్ మధుబాబు నియమించబడ్డారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నామినేటెడ్ పదవుల్లో భాగంగా మొదలియార్ కార్పొరేషన్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్గా పెరుమాళ్ మధు పేరును అధికారికంగా ప్రకటించడం జరిగింది. మధుబాబు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడుతున్న తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.మొదలియార్ కులస్తుల సంక్షేమానికి,అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం,అభివృద్ధిని ప్రజల వద్దకు తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని మధుబాబు స్పష్టం చేశారు.

## గాయపడిన మహిళను పరామర్శించిన జనసేన నాయకులు

**పలమనేరు మేజర్‌న్యూస్:** నవంబర్ 9వ తేదీన పలమనేరులో రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటించారు. ఆ పర్యటనలో ప్రమాదవశాత్తు ఒక మహిళ తొక్కిసలాటలో గాయపడింది. గాయపడిన మహిళను గుర్తించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అలాగే జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఆదేశాల మేరకు పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథరెడ్డిఆదేశాల మేరకు జిల్లా కార్యదర్శి శ్రీ పూల చైతన్య మోహన్,హుటాహుటిన పలమనేరు గవర్నమెంట్ హాస్పటల్ వెళ్లి ఆమెను పరామర్శించి ఆమెకి మంచి వైద్యం అందించాలని అక్కడున్న వైద్యులకు సూచించి పెద్ద మనసుతో పదివేల రూపాయలు గాయపడిన మహిళకి అందించడం జరిగింది.



## ఇల్లు ధ్వంసం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):**మండలంలోని అమ్మపల్లి గ్రామానికి చెందిన కవిత 69/2 సర్వే నంబర్లు ఇంటి స్థలం కలదు. ఈ ఇంటి స్థలంపై 2022లో కోర్టులో సివిల్ కేసు వేయగా దాంట్లో కవితకు కేసు కొట్టి వేశారు. అయితే ఆ స్థలంలో కవిత ఇల్లు నిర్మాణం చేపట్టింది. అదే గ్రామానికి చెందిన నాగార్జున శేఖర్ కృపారెడ్డి కలిసి ఇంటిని ధ్వంసం చేశారు. దీనిపై వారిని ప్రశ్నించగా వారు ఆమెని నానా దుర్భాషలాడి చంపుతామని బెదిరించారు దీంతో ఆమె స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. పిరియాద్ మేరకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్ చేసినట్లు ట్రైనింగ్ ఎస్సై రమేష్ నాయక్, ఏఎస్ఐ గోవింద్ స్వామి తెలిపారు.

## నిమోనియాను నిలువరించడానికి సామాజిక అవగాహన అవసరం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో,మేజర్‌న్యూస్:** తిరుపతి ఐదేళ్లలోపు పిల్లల్లో నిమోనియా కారణంగా సంభవించే మరణాలను తగ్గించటమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అని, సోమవారం ఉదయం స్థానిక కల్లెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి బాలక్రిష్ణ నాయక్ తో కలిసి సోషల్ అవేర్నెస్ అండ్ యాక్షన్ టు న్యూట్రలైజ్ నిమోనియా సక్సెస్ఫుల్లీ బ్యానర్, పోస్టర్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నవంబర్ 12 2025 తేదీ నుండి 28 ఫిబ్రవరి 2026 వరకు ఎస్ఏఏఎన్ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. నిమోనియాను నిలువరించడానికి సామాజిక అవగాహన అవసరమని, ఐదేళ్ల లోపు పిల్లల్లో నిమోనియా కారణముగా సంభవించే మరణాలను తగ్గించటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్మునిజేషన్ ఆఫీసర్ శాంతకుమారి, డిపిహెచ్ఎన్ఓ మంజుల, డిప్యూటీ డెమో షేక్ ఖాజావలి, మురళి వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మనోబంధు కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

**తిరుపతి, బ్యూరో,మేజర్‌న్యూస్:** తిరుపతి రాష్ట్రవ్యాప్తంగా మానసిక సమస్యలతో బాధపడుతూ రహదారులపై తిరుగుతున్న వ్యక్తుల రక్షణ, పునరావాసమే లక్ష్యంగా మనోబంధు ఫౌండేషన్ ఏపి రెడ్ క్రాస్‌తో సంయుక్తంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మనోబంధు కార్యక్రమ పోస్టర్‌ను రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా.దగ్గుమాటి శ్రీహరి రావు, జిల్లా కార్యదర్శి డా. జి.ప్రభీత్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బాలకృష్ణ నాయక్ లతో కలిసి కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై తిరుగుతున్న మానసిక రోగులను గుర్తించి, వారిని సురక్షితంగా రక్షించి, కడపలోని పునరావాస కేంద్రానికి తరలించి చికిత్స అందించి, మళ్లీ సమాజంలోకి చేర్చడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. మనో బంధు ఫౌండేషన్ రాష్ట్రవ్యాప్తంగా తిరిగే మానసిక రోగులను గుర్తించి, తక్షణ చర్యలు తీసుకుని, ప్రత్యేక అంబ్యులెన్స్‌లో కడప పునరావాస కేంద్రానికి తరలిస్తోందని, అక్కడ వారికి వైద్యం, మానసిక చికిత్స, సామాజిక సహాయం అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



## మా సమస్యలు పరిష్కరించండి... యాదమరి నుండి సమస్యల వెల్లువ





**యాదమరి, మేజర్‌న్యూస్:** సమస్యలు పరిష్కరించాలని యాదమరి మండలం నుండి పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు పలు సమస్యలపై పలువురు పత్రాలు అందించారు. యాదమరి మండలం మంగదానపల్లి గ్రామానికి చెందిన బి.కోదండరెడ్డి 144 ఓటేరిపల్లి రెవిన్యూ నందు సర్వేనెంబర్ 123/బి నందు 2.05సెంట్ల భూమి తన అనుభవంలో ఉందని ఈ భూమిని రీసర్వేలో విలేజ్ సర్వేయర్స్ జాయింట్ ఎల్పిఎం నెంబర్ పెట్టడంతో తమకు వన్ బి రావడం లేదన్నారు. దీంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవి అందడం లేదన్నారు. జాయింట్ ఎల్పిఎం నెంబర్ నుండి తొలగించి మా భూమి రికార్డులు సరిచేయాలని జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందించారు. కసిరాల గ్రామానికి చెందిన టి దేవదాసు భార్య లీలావతి తమకు ఇంటి జాగా లేదని రెవెన్యూ అధికారులకు పలుమార్లు వినతి పత్రం ఇచ్చిన పట్టించుకోలేదని వాపోయారు.ఇంటి స్థలం ఇప్పించాలని కలెక్టర్కు వినతిపత్రం అందించారు. ఓటివారి పల్లె గ్రామపంచాయతీ చెందిన శాంతమ్మ తమ భర్త చనిపోయి రెండు సంవత్సరాల గడుస్తున్నా తనకు పెన్షన్ అందలేదని కసిరాల సచివాలయానికి ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకున్నాము. అయితే ఇప్పటివరకు వీడియో పెన్షన్ అందలేదని కూడా కొంచెం ఇప్పించాలని కలెక్టర్కు వినతిపత్రం అందించారు. యాదమరి మండల కేంద్రంలోని జగనన్న హౌసింగ్ కాలనీకి దారి సౌకర్యం లేదని దారి సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్కు జగన్ కాలనీవాసులు నెత్తిపత్తినిజిల్లా కలెక్టర్కు జగన్ కాలనీవాసులు వినతి పత్రం అందించారు. కసిరాల గ్రామానికి చెందిన కొండమిట్ట గ్రామం నుండి దొనబండ వరకు పొలాలకు వెళ్లేందుకు ఉపాధి పథకం కింద రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని రైతులు కలెక్టర్ గురించి పత్రం అందించారు. యాదమరి మండలం నుండి కార్యక్రమంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పలువురు వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందించారు. ఇప్పటికైనా మండల పరిధిలోని అధికారులు ఆ సమస్యలపై దృష్టి సారించి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు




**పలమనేరు మేజర్‌న్యూస్:** ఎస్‌విసిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఉదయం కామర్స్ అండ్ మేనేజ్మెంట్ శాఖలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశులు అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల మధ్య కల్మషం ఉండకూడదని ఈర్ష స్వార్థాలకు తావు ఉండకూడదని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పలమనేరు డిఎస్పి డేగల ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ.... విద్యార్థులకు ప్రణాళికలు చాలా అవసరమని సూచించారు. దిశా నిర్దేశం లేకుండా ఏ రంగంలోనూ రాణించలేమన్నారు. జీవితంలో ఒకసారి కష్టపడి చదువుకుంటే జీవితాంతం బాగుంటుందని తెలిపారు. ప్రపంచ దేశాలలో అమెరికా జపాన్ వంటి దేశాలు అధునాతనమైన టెక్నాలజీతో ముందుకు వెళుతున్నాయి. ఇలాంటి టెక్నాలజీతో పోటీ పడాలంటే విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించాలని తెలిపారు. పలమనేరు అర్బన్ సీఐ మురళీమోహన్ మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని మీ భవిష్యత్తు బాగుంటే దేశ భవిష్యత్తు బాగుంటుందని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సీనియర్ విద్యార్థులు క్రొత్త విద్యార్థులను ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నందీశ్వరయ్య, కోఆర్డినేటర్ డాక్టర్ బెనజీర్, డాక్టర్ వాసు, డాక్టర్ రుక్మిణి, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికకు 36 వినతులు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 36 వినతులు వచ్చాయని డిప్యూటీ కమిషనర్ అమరయ్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 24 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 12 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. వినాయక నిమజ్జనం అనంతరం మిగిలిన విగ్రహాలు, వ్యర్థాలు తొలగించాలని, భూగర్భ డ్రైనేజి పొంగి పొర్లుతున్నది పరిష్కరించాలని, ఎన్.జి.వో. కాలనీలో చెట్లు పెరిగి పాముల బెడద ఎక్కువగా ఉందని, బందారు కాలనిలో మా ఇంటి వద్ద ఏర్పాటు చేసిన గార్బెజ్ పాయింట్ తొలగించాలని, చింతల చేను, ఎరుకుల కాలనీ స్మశానవాటికకు ప్రహరీ గోడ నిర్మించాలని, హతీరాంజీ కాలనీ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలను ఆపాలని, భూపాల్ హౌసింగ్ కాలనిలో ఉన్న పార్కుని అభివృద్ధి చేయాలని, రైతుబజార్ వద్ద రోడ్డుపై కూరగాయల వ్యాపారాలు అరికట్టాలని, రాజీవ్ గాంధీ కాలనిలో రోడ్లపై గుంతలు పూడ్చాలని, దోమల నివారణకు మందులు చల్లాలని, జగజీవన్ రామ్ పార్కు కమ్యూనిటీ హాల్ నందు ఇస్టానుసారం బాడుగలు వసూలు చేస్తున్నారు నియంత్రించాలన్నారు. ఆయా సమస్యలను అధికారులకు పంపామని త్వరగా పరిష్కరించాలని డిప్యూటీ కమీషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపి ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీలు, శానిటరీ సూపర్ వైజర్లు ఉన్నారు.



## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో షష్టి పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం లో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి పాలు పెరుగు తేనె చందనం పసుపు కొబ్బరి నీళ్లతో అభిషేకించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయం దర్శించుకున భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్, కమిటీ సభ్యులు రాధాకృష్ణ యాదవ్, వినయ్, గోవింద స్వామి, తులసి, సెల్ఫీ, అమరావతి కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టీడీపీ లోకి చేరిక

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పరిపాలనకు ఆకర్షితులైన కుప్పం మున్సిపాలిటీ 5వ వార్డుకు చెందిన ఎక్స్ వార్డ్ మెంబర్ మునిరాజు , జగదీష్ , సతీష్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని విడిచి తెలుగుదేశం పార్టీ తీర్థం



పుచ్చుకున్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, పికేయం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు వారి చేతుల మీదుగా కండువా కప్పి పార్టీలోకి వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కుప్పం కడ అడ్వైజర్ కమిటీ సభ్యులు ఎస్.రాజకుమార్ , కుప్పం మున్సిపాలిటీ చైర్మన్ వి సెల్వరాజ్ , కుప్పం మున్సిపాలిటీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్ , ఎక్స్ సర్పంచ్ సురేష్ కుమార్ , ఎక్స్ ఎంపీటీసీ నాగేంద్ర కుమార్ తంబిగానిపల్లి పార్టీ ప్రెసిడెంట్ అరుణాచలం తదితరులు పాల్గొన్నారు.

## 14న తిరుపతిలో కార్తీక దీపోత్సవం

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని టిటిడి ఆధ్వర్యంలో నవంబరు 14వ తేదీన తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనం మైదానంలో కార్తీక దీపోత్సవం జరగనుంది. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు జరగనున్న ఈ కార్యక్రమాన్ని శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. ఇందుకోసం పరిపాలన మైదానంలో కార్తీక దీపోత్సవాలు నిర్వహించేందుకు టిటిడి విస్తృత ఏర్పాట్లు చేపడుతోంది.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 266 అర్జీలు

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు . ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రైన్ కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ తో పాటు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు





దేవేందర్ రెడ్డి, రోజ్ మాండ్, సుధా రాణి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు**

రెవెన్యూ- 169, సివిల్ సప్లైస్- 4, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్- 7, సర్వే శాఖ -10, రూరల్ డెవలప్మెంట్ -1, రూరల్ పావర్టీ -7, పంచాయతీ రాజ్ -13, పాఠశాల విద్యా శాఖ- 4, పోలీస్ శాఖ -18, విద్యుత్ శాఖ -2, రిజిస్ట్రేషన్ శాఖ -4, మెడికల్ ఎడ్యుకేషన్- 1, కాలుష్య నివారణ బోర్డు- 1, ఎంప్లాయిమెంట్ శిక్షణ -1, ఇరిగేషన్ -4, హౌసింగ్- 1, టిడ్కో -1, హార్టికల్చర్- 1, ఆర్ అండ్ బి- 1, వికలాంగులు వయోవృధుల సంక్షేమ శాఖ- 2, కో ఆపరేటివ్ సొసైటీ -1, పబ్లిక్ హెల్త్ -6, జాతీయ రహదారులు -2, కార్మిక శాఖ -1, గిరిజన సంక్షేమ శాఖ -1, సాంఘిక సంక్షేమ శాఖ- 1, ఫుడ్ సేఫ్టీ -1, అటవీ శాఖ -1, మొత్తం 266 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# శ్రీకాళహస్తి ఖ్యాతిని జగద్విదితం చేస్తాం

**- ఆలయ అభివృద్ధి పనులపై దృష్టి**

**- సామాన్య భక్తులకు పెద్ద పీట**

**-తొలి పాలక మండలి సమావేశంలో నిర్ణయాలు**

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ధర్మకర్తల మండలి మొదటి సమావేశం శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో రానున్న మహాశివరాత్రి దృష్టిలో ఉంచుకొని ఆలయంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. ఇందుకోసం అవసరమైన టెండర్లను నిలిచేందుకు నిర్ణయించారు. ఆలయంలో దళారీ వ్యవస్థను కట్టడి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, మాస్టర్ ప్లాన్లో బాగంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై





చర్చించారు. లోబావికి రోడ్డు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. శ్రీకాళహస్తి క్షేత్ర మహత్యాన్ని జగద్విదితం చేయడంలో మీడియాను అవసరమైన మేరకు వినియోగించుకోవాలని, ఈసారి నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికలను అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉపముఖ్యమంత్రి మంత్రులకు ప్రముఖులకు అందించి వారిని ప్రత్యేకంగా ఆహ్వానించాలని సూచించారు. స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చే పిల్లలకు పాలను అందించేందుకు ఏర్పాట్లుపై చర్చించారు. ఆలయంలో ఏసీ పునర్ వ్యవస్థీకరణ అందుకు అవసరమైన దాతలు సహకారంపై చర్చించారు. స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు కుంకుమ ప్యాకెట్లను అందించాలని నిర్ణయించారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు అదే ప్రాధాన్యతను కొనసాగించేందుకు నిర్ణయించారు. ఈ సందర్భంగా 2026 నూతన సంవత్సర ఆలయ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బోర్డు చైర్మన్ శ్రీ కొట్టేసాయి ప్రసాద్, ఈవో బాపిరెడ్డి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.